
E-KABURU E-PAPER
# ఈ-కబురు
@ekaburu.com
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం
(తేదీ) 01 -06-2025 (వారం) ఆదివారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com



దేశంలో 2 వేలు దాటిన కొవిడ్ కేసులు » 3లో

వాయిస్ కమాండ్స్‌తో క్షణాల్లో ట్రైన్ టికెట్ బుకింగ్..! » 4లో




డబుల్ సెంచరీతో చెలరేగిన కరుణ్ నాయర్.. » 6లో



దానికి నేనెన్నడూ భయపడలేదు: కంగనారనౌత్ ఆసక్తికర వ్యాఖ్యలు » 5లో



దీపికాకు సపోర్ట్ చేస్తున్న తమన్నా.. అసలు విషయమిదే! » 4లో



## థాయ్‌లాండ్ భామను వరించిన అందాల కిరీటం..



మిస్ వరల్డ్–2025గా ఎంపికైన ఒపల్ సుచాత చువాంగ్‌శ్రీ (థాయ్‌లాండ్)కి బ్లూక్రౌన్‌ను అలంకరిస్తున్న మిస్ వరల్డ్–2024 క్రిష్టినా పిష్కోవా

ఒపల్ సుచాత చువాంగ్‌శ్రీకి రూ. 6.5 కోట్ల విలువైన బ్లూక్రౌన్‌ను అలంకరించిన ప్రస్తుత మిస్ వరల్డ్ క్రిష్టినా పిష్కోవా

విజేతకు రూ. 8.5 కోట్ల ప్రైజ్‌మనీ, నగలు, డిజైనర్ దుస్తులు సొంతం

టాప్–8లోకే చేరుకోలేకపోయిన మిస్ ఇండియా నందినీ గుప్తా

ఫస్ట్ రన్నరప్‌గా ఇథియోపియా సుందరి, రెండో రన్నరప్ పోలాండ్ భామ, మూడో రన్నరప్‌గా మార్టినిక్ సుందరి..

తరువాయి 2లో

*ఈ కబురు, హైదరాబాద్: మిస్ వరల్డ్–2025గా థాయ్‌లాండ్ భామ ఒపల్ సుచాత చువాంగ్‌శ్రీ(21) ఎంపికైంది. హైదరాబాద్‌లోని హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం ఉత్కంఠభరితంగా జరిగిన 72వ ఎడిషన్ మిస్ వరల్డ్ గ్రాండ్ ఫినాలేలో ఆమె విజయం సాధించింది. ప్రస్తుత మిస్ వరల్డ్ క్రిష్టినా పిష్కోవా ఆమెకు రూ. 6.5 కోట్ల విలువైన బ్లూ క్రౌన్‌ను అలంకరించింది.*

ఈ విజయంతో ఆమె దాదాపు రూ. 8.5 కోట్ల ప్రైజ్‌మనీతోపాటు లండన్‌లో ఏడాదిపాటు నివాసం, డిజైనర్ దుస్తులు, నగలు వంటి బహుమతులు, ఏడాదిపాటు ప్రపంచవ్యాప్తంగా ఉచిత విమాన ప్రయాణ సౌలభ్యం, స్టార్ హోటళ్లలో ఉచిత బస వసతి పొందనుంది. మొదటి రన్నరప్‌గా ఇథియోపియాకు చెందిన హాసెట్ డెరెజె అడ్మాస్సు, రెండో రన్నరప్‌గా పోలాండ్‌కు చెందిన మజా క్లాజ్డా, మూడో రన్నరప్‌గా మార్టినిక్‌కు చెందిన ఆరేలీ జోచిమ్ నిలిచింది. భారత సుందరి నందినీ గుప్తా టాప్–8 జాబితాలో కూడా చోటుదక్కించుకోలేకపోయింది.

అందరూ వచ్చి..

మిస్ వరల్డ్ 72వ ఎడిషన్ గ్రాండ్ ఫినాలే అట్టహాసంగా జరిగింది. సాయంత్రం ఐదున్నరకే కార్యక్రమాలు మొదలయ్యాయి. తొలుత తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ వెంటనే 108 మంది భామలను రెడ్ కార్పెట్ మీదుగా వేదికపైకి సగౌరవంగా ఆహ్వానించారు. అనంతరం వ్యాఖ్యాత సచిన్ కుంభర్ అమెరికా–కరేబియన్, ఆసియా–ఓసియానియా, ఆఫ్రికా, యూరప్.. ఇలా నాలుగు భాగాలుగా విభజించి దేశాలవారీగా పోటీదారులను పరిచయం చేశారు.



## భారత నారీశక్తిని సవాల్ చేసిన ఉగ్రవాదులు మట్టిలో కలిశారు: మోదీ



**మధ్యప్రదేశ్‌లో ఏర్పాటుచేసిన ఓ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న పలువురు మహిళా అధికారిణులను కీర్తించారు.**

ఈ కబురు: పహల్గాంలో దాడికి పాల్పడి.. భారత నారీశక్తికి సవాల్ విసిరి.. ఉగ్రవాదులు వారి వినాశనాన్ని వారే కొనితెచ్చుకున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఉగ్రదాడికి ప్రతీకారంగా..'ఆపరేషన్ సిందూర్' లో పలువురు మహిళా అధికారిణులు పాల్గొని ఉగ్రవాదుల ఆచూకీ గల్లంతు చేశారని కీర్తించారు. రాణి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి సందర్భంగా భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మాట్లాడుతూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదులే కాదు.. వారిని పోషించేవారు కూడా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ ప్రపంచానికి చాటి చెప్పిందని ప్రధాని పేర్కొన్నారు. ఆ సమయంలో భారత కుమార్తెల బలాన్ని ప్రపంచం మొత్తం చూసిందన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాలపై పాక్ దాడులు చేసినప్పుడు అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి నేతృత్వంలోని మహిళా బీఎస్ఎఫ్ బృందం మూడు రోజుల పాటు అఖ్నూర్‌లోని తమ ఫార్వర్డ్ పోస్టులపై పోరాడారని కీర్తించారు. ''మన సంప్రదాయంలో 'సిందూర్'.. 'నారీశక్తి'కి చిహ్నం. పహల్గాంలో, ఉగ్రవాదులు కేవలం మన పౌరుల రక్తం మాత్రమే కళ్ల చూడలేదు. మన సంస్కృతిపై దాడి చేశారు. మన సమాజాన్ని విభజించడానికి ప్రయత్నించారు. తరువాయి 2లో


## తెలంగాణలో అత్యాధునిక గోశాలల ఏర్పాటు



ఈ కబురు: రాష్ట్రంలో అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు చేసేందుకు పూర్తి స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ఆదేశించారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఇవాళ అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి.. గో సంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలని సూచించారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు చేయాలని సూచించారు.

తరువాయి 2లో

## ఇండియా ఫస్ట్.. తెలంగాణ ఫస్ట్ మా నినాదం



*అధికారంలో లేకున్నా రాష్ట్రాభివృద్ధే అభిమతం*

*వివిధ రంగాల్లో విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలి*

*వార్విక్ యూనివర్సిటీలో పీడీఎస్ఎల్ నాలెడ్జ్ సెంటర్ ప్రారంభోత్సవంలో కేటీఆర్*

ఈ కబురు, హైదరాబాద్: అధికారంలో ఉన్నా లేకున్నా తెలంగాణ అభివృద్ధే తమ అభిమతమని.. ఇండియా ఫస్ట్.. తెలంగాణ ఫస్ట్ అన్నదే తమ నినాదమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు అన్నారు. తెలంగాణకు పెట్టుబడులు సాధించడం ద్వారా యువతకు భారీగా ఉపాధి అవకాశాలు లభించేందుకు సర్వశక్తులూ ఉపయోగిస్తామని చెప్పారు. ఇంగ్లండ్‌లోని వార్విక్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన ప్రొగ్మాటిక్ డిజైన్ సొల్యూషన్స్ లిమిటెడ్ (పీడీఎస్ఎల్) నాలెడ్జ్ సెంటర్‌ను కేటీఆర్ శనివారం ప్రారంభించారు.

పీడీఎస్ఎల్ కార్యకలాపాలను భారత్‌కు విస్తరించాలన్నారు. ఇంగ్లండ్‌లో యూనివర్సిటీ, ఇండస్ట్రీల మధ్య పరస్పర సహకారం తనను ఆశ్చర్యపరిచిందన్నారు. మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ కంపెనీలకు పరిశోధన, అభివృద్ధి సేవలను అందించే పీడీఎస్ఎల్ నాలెడ్జ్ సెంటర్ తెలంగాణ టాలెంట్‌కు నిదర్శనమని కేటీఆర్ కొనియాడారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ వినూత్న విధానాలతోనే..

బీఆర్ఎస్ ప్రభుత్వ వినూత్న విధానాలతో పుణే, చెన్నై సరసన హైదరాబాద్ ఆటోమోటివ్ హబ్‌గా నిలిచిందని కేటీఆర్ చెప్పారు. తమ ప్రభుత్వ కాలంలోనే ఐటీ, లైఫ్ సైన్సెస్‌తోపాటు ఆటోమోటివ్ రంగంలోనూ తెలంగాణ సత్తా చాటిందన్నారు.

తరువాయి 2లో

## పాక్ చైనాపై ఆధారపడితే.. భారత్ సొంతంగా నిలదొక్కుకుంది: సీడీఎస్



ఆపరేషన్ సిందూర్‌లో భారత్‌లో బలోపేతం చేసిన వ్యవస్థలనే ఉపయోగించామని సీడీఎస్ అనిల్ చౌహాన్ పేర్కొన్నారు.

» 2లో

## అద్భుతమైన 'ఆపరేషన్' నిర్వహించారు: ఉత్తమ్‌కుమార్ రెడ్డి




ఈ కబురు: పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో రాఫెల్ యుద్ధ విమానాలు ఏమైనా కూలిపోయాయా? అని తాము అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ మంత్రి సరైన సమాధానం చెప్పలేదని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు.

» 2లో

కాంగ్రెస్‌తోనే అడవి బిడ్డలకు ఆత్మగౌరవం » 2లో





తలుపులు వేసుకోవడం మర్చిపోవద్దు.. మెక్రాన్ దంపతుల గొడవపై ట్రంప్ » 2లో

## 'సీఎం రేవంత్ ఇప్పటికైనా జై తెలంగాణ అని అనాలి'



*తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత మరోసారి మండిపడ్డారు. ఇప్పటివరకూ సీఎం రేవంత్.. జై తెలంగాణ అనే నినాదాన్నే పలకలేదని కవిత ఆరోపించారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి జై తెలంగాణ అని నినదించాలి అని డిమాండ్ చేశారు కవిత. తెలంగాణ ప్రజలపై రేవంత్ అక్కసు ఎందుకని ప్రశ్నించారు కవిత. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడిన కవిత.. రేవంత్ తెలంగాణ నినాదాన్ని ఇప్పటివరకూ పలకలేదన్నారు.*

తరువాయి 2లో

ఈ కబురు: తెలంగాణ జాగృతి సంస్థను 18 ఏళ్ల క్రితం స్థాపించామని, ప్రతి ఉద్యమంలో జాగృతి భాగస్వామిగా ఉందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఇవాళ బంజారాహిల్స్ లో తన ఇంటి సమీపంలోనే జాగృతి కొత్త కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం కవిత జై తెలంగాణ, జై జాగృతి అంటూ నినాదాలు చేసి మీడియాతో ఆమె మాట్లాడారు. తెలంగాణ గొంతుకలా.. తలలో నాలుకలా జాగృతి నిలిచిందని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రతి ఇంట్లో ఆడబిడ్డలానే తాను కూడా బోనం, బతుకమ్మను ఎత్తానని తెలిపారు. జాగృతి పుట్టింది ఇద్దరు వ్యక్తుల స్ఫూర్తితోనని అన్నారు. అందులో ఒకరు కేసీఆర్ అని.. రెండో వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని తెలిపారు. ఆనాడు తన సంస్థకు తెలంగాణ జాగృతి అని పేరు పెడతానంటే మేధావులు వద్దన్నారని.. ముందు తెలంగాణ అని పేరు ఉంటే తొక్కేస్తారంటూ భయపెట్టారని గుర్తు చేశారు. కానీ, ఆంధ్రా పాలకులను ఎదుర్కొని ధైర్యంగా తెలంగాణ జాగృతిని స్థాపించి వరుస కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లామని అన్నారు. ఇక నుంచి బంజారాహిల్స్ కొత్త కార్యాలయం నుంచే జాగృతి కార్యకలాపాలు ఉంటాయని అన్నారు. కేసీఆర్‌కు బీఆర్ఎస్, జాగృతి రెండు కళ్లలాంటివని అన్నారు. తాము పని చేస్తుంటే ఓర్వేలకపోతున్నారని కామెంట్ చేశారు.

ఏపీ ప్రయోజనాల కోసం పని చేస్తున్న రేవంత్..

తెలంగాణ సాంస్కృతిక రంగంలో జాగృతి ఎంతో కృషి చేసిందని అన్నారు. జాగృతి డిమాండ్లను కేసీఆర్ ఎప్పుడూ గౌరవించారని పేర్కొన్నారు. ఎప్పుడు ఏం అడిగినా వెంటనే జీవో ఇచ్చేవారని తెలిపారు.

'జీఎస్టీ రిజిస్ట్రేషన్‌లో అవినీతి'.. లింక్డిన్ పోస్ట్‌పై స్పందించిన నిర్మలా సీతారామ » 2లో



ఈ-కబురు

01-06-2025
ఆదివారం
e-kaburu.com

మొదటి పేజి తరువాయి

## అద్భుతమైన 'ఆపరేషన్' నిర్వహించారు ఉత్తమ్‌కుమార్ రెడ్డి



ఆపరేషన్ సిందూర్ రాఫెల్ యుద్ధ విమానం కూలిపోయిందని సిడిఎస్ అనిల్ చౌహాన్ మాత్రం స్పష్టం చేశారని, దీనిపై కేంద్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు ఉత్తమ్‌కుమార్ రెడ్డి. ఇకనైనా భారత్ ప్రభుత్వం దీన్ని నిరాకరించడం మానుకోవాలననారు. 'ఇదే విషయాన్ని రాహుల్ గాంధీ మొదటి నుంచి అడుగుతున్నారని ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఇక కాల్పుల విరమణ అంశానికి సంబంధించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎలా ట్వీట్ చేస్తారని ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్‌తో భారత ఎయిర్‌ఫోర్స్ విజయం పట్ల మేము గర్విస్తున్నామని, ఇదొక అద్భుతమైన ఆపరేషన్ అని ఉత్తమ్ కొనియాడారు. ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడం భారత్ ఎయిర్‌ఫోర్స్ సాధించిన యమన్నారు.

ఫైటర్ విమానాలు, ఆయుధాల సప్లయ్ ఆలస్యం అవుతున్నాయని ఎయిర్ చీఫ్ మార్షల్ చెప్పడం ఆందోళన కల్గిస్తోందన్నారు. చైనా, పాకిస్తాన్‌లతో ముప్పు నేపథ్యంలో భారత భద్రతను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. తేలికపాటి యుద్ధ విమానాల సప్లై అంశం కూడా ఆలస్యం అవుతుందని, అత్యవసరంగా ఈ సమస్యను పరిష్కరించాలని కేంద్రానికి సూచించారు. ఆపరేషన్, ఆర్ అండ్ డి (రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్) విభాగాలలోకి బెస్ట్ బ్రెయిన్స్ రావడం లేదని ఉత్తమ్ పేర్కొన్నారు.

మొదటి పేజి తరువాయి

## థాయ్‌లాండ్ భామను వరించిన అందాల కిరీటం..





అందరూ వచ్చి..
మిస్ వరల్డ్ 72వ ఎడిషన్ గ్రాండ్ ఫినాలే అట్టహాసంగా జరిగింది. సాయంత్రం ఐదున్నరకే కార్యక్రమాలు మొదలయ్యాయి. తొలుత తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ వెంటనే 108 మంది భామలను రెడ్ కార్పెట్ మీదుగా వేదికపైకి సగౌరవంగా ఆహ్వానించారు. అనంతరం వ్యాఖ్యాత సచిన్ కుంభర్ అమెరికా-కరేబియన్, ఆసియా-ఓసియానియా, ఆఫ్రికా, యూరప్.. ఇలా నాలుగు భాగాలుగా విభజించి దేశాలవారీగా పోటీదారులను పరిచయం చేశారు.
ఆ తర్వాత గ్రాండ్ ఫినాలేలో పోటీపడే టాప్-40 మందితో కూడిన బృందాన్ని పరిచయం చేశారు. ఒక్కో ఖండం నుంచి 10 మంది చొప్పున ఇందులో చేర్చారు. గత మూడు వారాలుగా జరిగిన ఐదు చాలెంజ్‌ల విజేతలైన 16 మందితోపాటు న్యాయ నిర్ణేతలు ఇచ్చిన మార్కుల ఆధారంగా మిగతా 24 మందిని వేదికపైకి ఆహ్వానించి మొత్తం 40 మందితో కూడిన బృందాన్ని సిద్ధం చేశారు. దీంతో పోటీ నుంచి వైదొలిగిన మిగతా వారు వేదికకు ఇరువైపులా ఏర్పాటు చేసిన స్థానాల్లో ఆసీనులయ్యారు. పోటీదారులు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న ప్రొఫైల్.. వారి చాతుర్యం.. మాటతీరు ఆధారంగా కేటాయించిన మార్పుల ఆధారంగా ఒక్కో ఖండం నుంచి ఐదుగురు చొప్పున ఉండే టాప్-20 మందితో కూడిన జాబితాను ప్రకటించారు. ఆ రౌండ్‌లో వైదొలిగిన వారు వెళ్లి వారి స్థానాల్లో కూర్చోగా తదుపరి రౌండ్‌లో ఒక్కో ఖండం నుంచి ఇద్దరు చొప్పున టాప్-8 మందిని (ఆఫ్రికా: నమీబియా, ఇథియోపియా, యూరప్: పోలాండ్, ఉక్రెయిన్, ఆసియా-ఓయానియా: ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్, అమెరికా-కరీబియన్: బ్రెజిల్, మార్టినికా) షార్ట్ లిస్ట్ చేశారు. భారత సుందరి నందిని గుప్తా ఈ దశలోకి చేరుకోలేక నిష్క్రమించింది.
'మీరే ఎందుకు ప్రపంచ సుందరి కావాలనుకుంటున్నారు?'
టాప్-8 మంది సుందరీమణుల్లోంచి టాప్-4 భామలను ఎంపిక చేసేందుకు న్యాయ నిర్ణయితలు అడిగిన ప్రశ్నలు కీలక భూమిక పోషించాయి. గతంలో వారు పొందిన మార్కులు.. ఈ ప్రశ్నలకు వారు ఇచ్చిన సమాధానాల ఆధారంగా అప్పటికప్పుడు ఇచ్చిన మార్కులు కలిపి విజేతను ఎంపిక చేశారు. తొలుత 8 మందిని ప్రజెంటర్ సచిన్ కుంభర్ అడిగిన 'మీరే ప్రపంచ సుందరి ఎందుకు కావాలనుకుంటున్నారు?' అనే ప్రశ్నకు వారు ఇచ్చిన సమాధానం ఆధారంగా తుది పోరుకు థాయ్‌లాండ్, ఇథియోపియా, పోలాండ్, మార్టినిక్ సుందరీమణులను ఎంపిక చేశారు.
ఉత్కంఠభరితంగా తుది పోరు...
నలుగురు మాత్రమే వేదికపై ఉండి తుది పోరుకు సిద్ధమైన తరుణంలో ఆ ప్రాంగణమంతా ఉద్విగ్నత నెలకొంది. న్యాయ నిర్ణేతలైన మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈవో జూలియా మోర్లే, నటులు సోనూసూద్, రానా దగ్గుబాటి, నమ్రతా శిరోద్కర్ ఘట్టమనేని ఒక్కొక్కరికీ సంధించిన ప్రశ్నలకు పోటీదారులు ఇచ్చిన సమాధానాలు వారి స్థానాలను నిర్ణయించాయి. సోనూసూద్ అడిగిన ప్రశ్నకు అద్భుతంగా సమాధానమిచ్చిన థాయ్‌లాండ్ సుందరి ఒపల్ సుచాత చువాంగ్‌శ్రీ మిస్ వరల్డ్-2025గా ఎంపికైంది.
సోనూసూద్‌కు మానవతావాది పురస్కారం
కోవిడ్ సమయంలో వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న నిరుపేద కార్మికులు సొంతూళ్లకు వెళ్లేందుకు ఉచిత రవాణా వసతి కల్పించిన సినీనటుడు సోనూసూద్‌కు మిస్ వరల్డ్ మానవతావాది' పురస్కారాన్ని మిస్‌వరల్డ్ సంస్థ ప్రకటించింది. ఆయనకు రానా దగ్గుబాటి బంగారు గ్లోబ్‌ను అందించారు.

మొదటి పేజి తరువాయి

## తెలంగాణలో అత్యాధునిక గోశాలల ఏర్పాటు



ఈ కబురు: రాష్ట్రంలో అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు చేసేందుకు పూర్తి స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ఆదేశించారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఇవాళ అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి.. గో సంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలని సూచించారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు చేయాలని సూచించారు.
గోశాలల ఏర్పాటు కోసం అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలని, కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇరుకు స్థలాల్లో బంధించినట్టు కాకుండా గోవులు మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించడంతో వీటికి సంబంధించిన పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను ఈ సందర్భంగా సీఎం పరిశీలించిచారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను ముఖ్యమంత్రి సూచించారు. మరో నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్ ను ప్రభుత్వం ఖరారు చేయనుంది. ఈ సమీక్షా సమావేశంలో సీఎంఓ అధికారులు శేషాద్రి, శ్రీనివాసరాజు, మాణిక్ రాజ్, అజిత్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, హెచ్ఎం ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశుపోషణ విభాగం డైరెక్టర్ బి.గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

మొదటి పేజి తరువాయి

## ఇండియా ఫస్ట్.. తెలంగాణ ఫస్ట్ మా నినాదం



పీడీఎస్ఎల్ కార్యకలాపాలను భారత్‌కు విస్తరించాలన్నారు. ఇంగ్లండ్‌లో యూనివర్సిటీ, ఇండస్ట్రీల మధ్య పరస్పర సహకారం తనను ఆశ్చర్యపరిచిందన్నారు. మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ కంపెనీలకు పరిశోధన, అభివృద్ధి సేవలను అందించే పీడీఎస్ఎల్ నాలెడ్జ్ సెంటర్ తెలంగాణ టాలెంట్‌కు నిదర్శనమని కేటీఆర్ కొనియాడారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ వినూత్న విధానాలతోనే..
బీఆర్ఎస్ ప్రభుత్వ వినూత్న విధానాలతో పుణే, చెన్నై సరసన హైదరాబాద్ ఆటోమోటివ్ హబ్‌గా నిలిచిందని కేటీఆర్ చెప్పారు. తమ ప్రభుత్వ కాలంలోనే ఐటీ, లైఫ్ సైన్సెస్‌తోపాటు ఆటోమోటివ్ రంగంలోనూ తెలంగాణ సత్తా చాటిందన్నారు. ఈ రంగంలో కేవలం పరిశోధన, అభివృద్ధికే పరిమితం కాకుండా తయారీ రంగంలోనూ తెలంగాణను నంబర్ వన్‌గా నిలిపేందుకు తమ ప్రభుత్వం తెచ్చిన విధానాలు ఉపయోగపడతాయని కేటీఆర్ అన్నారు.

భారత్‌లో ఫార్ములా ఈ-రేసింగ్ చాంపియన్‌షిప్‌ను నిర్వహించిన మొదటి రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్న కేటీఆర్... పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు రాష్ట్రంలో మొబిలిటీ వ్యాలీని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేసిందన్నారు.

ఐటీ ఎగుమతుల్లోనూ పురోగతి
తమ ప్రభుత్వ నిరంతర కృషితో అంతర్జాతీయ కంపెనీలకు కొత్త చిరునామాగా తెలంగాణ మారిందని కేటీఆర్ పేర్కొ న్నారు. గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్ వంటి కార్పొరేట్ దిగ్గజాలు తమ అతిపెద్ద కార్యాల యాలను హైదరాబాద్‌లో ప్రారంభించాయని గుర్తుచే శారు. తమ తొమ్మిదేళ్ల పాలనలో ఐటీ ఉద్యోగాలు, ఎగుమతులతోపాటు ఇతర రంగాల్లోనూ తెలంగాణ అద్భుతంగా పురోగతి సాధించిందని చెప్పారు.

ఐటీ, అనుబంధ రంగాలతోపాటు ఆటోమొబైల్ వంటి ఇతర రంగాల్లోనూ భారత యువత ప్రతిభ, నిబద్ధతతో అద్భు తంగా రాణిస్తున్నారని కేటీఆర్ ప్రశంసించారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా యువ త, విద్యార్థులతోపాటు కంపెనీలు కూడా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. కార్యక్రమంలో పీడీఎస్ ఎల్ డైరెక్టర్ క్రాంతి పుప్పాల పాల్గొన్నారు.

మొదటి పేజి తరువాయి

## 'సీఎం రేవంత్ ఇప్పటికైనా జై తెలంగాణ అని అనాలి'



ఈ కబురు: తెలంగాణ జాగృతి సంస్థను 18 ఏళ్ల క్రితం స్థాపించామని, ప్రతి ఉద్యమంలో జాగృతి భాగస్వామిగా ఉందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఇవాళ బంజారాహిల్స్ లో తన ఇంటి సమీపంలోనే జాగృతి కొత్త కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం కవిత జై తెలంగాణ, జై జాగృతి అంటూ నినాదాలు చేసి మీడియాతో ఆమె మాట్లాడారు. తెలంగాణ గొంతుకలా.. తలలో నాలుకలా జాగృతి నిలిచిందని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రతి ఇంట్లో ఆడబిడ్డలానే తాను కూడా బోనం, బతుకమ్మను ఎత్తానని తెలిపారు. జాగృతి పుట్టింది ఇద్దరు వ్యక్తుల స్ఫూర్తితోనని అన్నారు. అందులో ఒకరు కేసీఆర్ అని.. రెండో వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని తెలిపారు. ఆనాడు తన సంస్థకు తెలంగాణ జాగృతి అని పేరు పెడతానంటే మేధావులు వద్దన్నారని.. ముందు తెలంగాణ అని పేరు ఉంటే తొక్కేస్తారంటూ భయపెట్టారని గుర్తు చేశారు. కానీ, ఆంధ్రా పాలకులను ఎదుర్కొని ధైర్యంగా తెలంగాణ జాగృతిని స్థాపించి వరుస కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లామని అన్నారు. ఇక నుంచి బంజారాహిల్స్ కొత్త కార్యాలయం నుంచే జాగృతి కార్యకలాపాలు ఉంటాయని అన్నారు. కేసీఆర్‌కు బీఆర్ఎస్, జాగృతి రెండు కళ్లలాంటివని అన్నారు. తాము పని చేస్తుంటే ఓర్వేలకపోతున్నారని కామెంట్ చేశారు.
ఏపీ ప్రయోజనాల కోసం పని చేస్తున్న రేవంత్..
తెలంగాణ సాంస్కృతిక రంగంలో జాగృతి ఎంతో కృషి చేసిందని అన్నారు. జాగృతి డిమాండ్లను కేసీఆర్ ఎప్పుడూ గౌరవించారని పేర్కొన్నారు. ఎప్పుడు ఏం అడిగినా వెంటనే జీవో ఇచ్చేవారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఏనాడు పాల్గొనని రేవంత్ రెడ్డి ఇప్పటికైనా జై తెలంగాణ అని నినదించాలని అన్నారు. ఉద్యమకారులపై గన్ తీసుకెళ్లిన వాళ్లు రాష్ట్రానికి సీఎం అయ్యారని ఫైర్ అయ్యారు. యువ వికాసం పథకానికి రాజీవ్ గాంధీ పేరు ఎందుకు పెట్టారో చెప్పాలని ప్రశ్నించారు. అసలు తెలంగాణకు రాజీవ్ గాంధీకి సంబంధం ఏంటని.. ఆ పథకానికి అమరవీరుల పేర్లు పెట్టాలని డిమాండ్ చేశారు. అవతరణ దినోత్సవం నాడు అమరవీరులకు నివాళులర్పించాలని కనీసం జ్ఞానం లేని వారికి ఆ సీఎం కుర్చీలో కూర్చునే అర్హత లేదని మండిపడ్డారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నీళ్లను బాజాప్తా తరలించుకుపోతుంటే సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డి కనీసం మాట్లాడటం లేదని ఆరోపించారు. బనకచర్ల నుంచి చంద్రబాబు 200 టీఎంసీలు తరలిస్తున్నా.. తెలంగాణ ప్రభుత్వ పెద్దలు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఏపీ ప్రయోజనాల కోసం రేవంత్ పని చేస్తున్నారు.. ఇన్నాళ్లు బీసీ బిల్లుపై హంగామా చేసిన ఆ వ్యక్తి ఇప్పుడెందుకు మాట్లాడటం లేదని కవిత ఆక్షేపించారు.
పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలి..
స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగాల్లో 45 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిందని.. ఆ బిల్లును పార్లమెంట్‌లో వెంటనే ప్రవేశపెట్టి ఆమోదించాలని కవిత డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ రైల్‌రోకో చేపడతామని బీజేపీ నేతలను ఆమె హెచ్చరించారు. అదేవిధంగా మైనార్టీల సమస్యలపై పోరాటం చేస్తామని అన్నారు. ప్రత్యేకంగా ఎస్సీ విభాగాన్ని ఏర్పాటు చేసి దళితుల సమస్యలపై పోరాడుతామని తెలిపారు. ఎన్నికల ముందు రాష్ట్రంలోని ప్రతి మహిళలకు రూ.2,500 ఇస్తామన్న కాంగ్రెస్ ఆ హామీని విస్మరించిందని.. అది సాధించే వరకు జాగృతి పోరాడుతుందని అన్నారు. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలను గెలిపించినా.. పక్క రాష్ట్రం ఏపీ నీళ్లు తరలించుకుపోతుంటే మాట్లాడటం లేదని ఫైర్ అయ్యారు. గోదావరి జలాల్లో వాటాపై ప్రశ్నించని పక్షంలో.. తెలంగాణ జాగృతి ఉద్యమిస్తుందని అన్నారు. భవిష్యత్తులో జాగృతి సంస్థను మరింత విస్తరిస్తామని తెలిపారు. కాళేశ్వరం కమిషన్ కేసీఆర్‌కు నోటీసు ఇవ్వడంపై జూన్ 4న పెద్ద ఎత్తున రాష్ట్రంలో ఆందోళనలు చేపతామని కవిత స్పష్టం చేశారు.
కవిత ఏమన్నారంటే..
తెలంగాణ సోయితో కేసీఆర్ పరిపాలన చేశారు. మన కర్మ ఇప్పుడు జై తెలంగాణ అనని సీఎం పరిపాలనలో ఉంది. జూన్ 2 న అయిన సీఎం జై తెలంగాణ అనాలి. అమర వీరులకు నివాళులు అర్పించాలి..అని డిమాండ్ చేస్తున్న. రాజీవ్ యువ వికాసం పేరుతో కార్యక్రమం ఉండకూడదు. రాజీవ్ తెలంగాణకు ఏం సంబంధం. తెలంగాణ వాదుల పేర్లు పెట్టాలి. తెలంగాణ కోసం అమరులైన శ్రీకాంత చారి లాంటి వారి పేరు పెట్టాలి. గోదావరి కావేరీ లింక్ పేరుతో గోదావరి నీరు తెలంగాణ కు దూరం కాబోతున్నాయి. 200 TMC నీళ్ల హక్కు కోసం cm మాట్లాడారు. నీళ్ళ హక్కుల కోసం పోరాటం చేయాలి..Kcr కు ఎందుకు నోటీసు లు ఇచ్చారు. కాళేశ్వరం కమిషన్ లేక కాంగ్రెస్ కమిషనా?, జాగృతి ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద జూన్ 4 న మహా ధర్నా చేపడుతున్నాం.. కాంగ్రెస్ కాళేశ్వరం పై కుట్రలను ఎండగడుతున్నాం.. బిజెపి బీసీ బిల్లును డీ ఫ్రీజ్ లో పెట్టే ప్రయత్నం చేస్తే జాగృతి తరుపున మళ్ళీ పోరాటం చేస్తాం. విద్యార్థులు, మహిళల కోసం, మైనార్టీల కోసం ఇచిన హామీల అమలు కోసం పోరాటం చేస్తాం. కెసిఆర్‌కి బీఆర్ఎస్ ఒక కన్ను అయితే మరో కన్ను జాగృతి.. బిజెపికి 8 ఎంపీల ఉంటే ఒక్క అంశం గురించి మాట్లాడారు.. బిజెపికి కాంగ్రెస్‌కి జాగృతి సత్తా ఏంటో రాబోయే రోజుల్లో చూపిస్తాం' అని కవిత హెచ్చరించారు.

## భారత నారీశక్తిని సవాల్ చేసిన ఉగ్రవాదులు మట్టిలో కలిశారు: మోదీ

''మన సంప్రదాయంలో 'సిందూర్'.. 'నారీశక్తి'కి చిహ్నం. పహల్గాంలో, ఉగ్రవాదులు కేవలం మన పౌరుల రక్తం మాత్రమే కళ్ల చూడలేదు. మన సంస్కృతిపై దాడి చేశారు. మన సమాజాన్ని విభజించడానికి ప్రయత్నించారు. ఉగ్రవాదులు భారత నారీశక్తికి విసిరిన సవాలే వారి పాలిట, వారిని పోషిస్తున్న వారి పాలిట శాపంగా మారింది. పాకిస్థాన్ సైన్యం కూడా ఊహించని ప్రాంతాల్లో ఉగ్రవాద శిబిరాలపై మన సాయుధ దళాలు దాడులు చేశాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం చేపట్టిన ఈ ఆపరేషన్ భారత చరిత్రలోనే అతిపెద్ద విజయం'' అని ప్రధాని వ్యాఖ్యానించారు.

భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మోదీ ఇండోర్ మెట్రో, దాటియా, సత్నా విమానాశ్రయాల సూపర్ ప్రియారిటీ కారిడార్లను వర్చువల్‌గా ప్రారంభించారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రూ.483 కోట్లతో నిర్మించిన కొత్త అటల్ గ్రామ సేవా సదన్ (పంచాయత్ భవన్)లకు ఇవ్వాల్సిన మొదటివిడత మొత్తాన్ని మోదీ బదిలీ చేశారు. 18వ శతాబ్దానికి చెందిన మాల్వాలోని హోల్కర్ రాజవంశానికి చెందిన రాణి అహల్యాబాయి అసాధారణ పాలన, సామాజిక సంక్షేమంపై నిబద్ధతను కొనియాడారు. రాణి అహల్యాబాయికి అంకితం చేసిన పోస్టల్ స్టాంప్, రూ.300 స్మారక నాణాన్ని ప్రధాని విడుదల చేశారు.



## పాక్ చైనాపై ఆధారపడితే.. భారత్ సొంతంగా నిలదొక్కుకుంది: సీడీఎస్

ఈ కబురు: దేశీయంగా బలోపేతం చేసుకున్న వ్యవస్థలతోనే ఆపరేషన్ సిందూర్ చేపట్టామని సీడీఎస్ అనిల్ చౌహాన్ పేర్కొన్నారు. శనివారం సింగపూర్‌లో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా చౌహాన్ ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడారు. 'పాకిస్థాన్ సొంత రక్షణవ్యవస్థలు బలంగా లేకపోవడంతో చైనాపై ఆధారపడింది. భారత్ ఆకాశ్ వంటి స్వదేశీ వ్యవస్థలనే ఉపయోగించింది. స్పేస్, శాటిలైట్ ఇంటెలిజెన్స్ అందరికీ అందుబాటులో ఉంది. మేము మా సొంత శాటిలైట్ వనరులతో సమర్థమంతంగా ఉగ్రశిబిరాలపై దాడులు నిర్వహించాం. ఆ సమయంలో చైనా లేదా విదేశీ శాటిలైట్ చిత్రాలపై దాయాది దేశం ఆధారపడింది. వారికి ఏ దేశం నుంచి అవి అందాయో స్పష్టంగా తెలియదు కానీ.. వారి మిత్రదేశాల నుంచే అంది ఉండవచ్చు. వాయు రక్షణ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నాం. ఆధునిక రక్షణ వ్యవస్థలో సొంతంగా నిలదొక్కుకుంటున్నాం. ఆత్మనిర్భర్ భారత్‌తోనే ఇది సాధ్యమవుతోంది. స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలు, పెద్ద పరిశ్రమలు ఇప్పుడు రక్షణవ్యవస్థలో పెట్టుబడులు పెడుతున్నాయి. ఇదే మా అతిపెద్ద బలం? యుద్ధమంటూ వచ్చినప్పుడు నష్టం జరుగుతుంది. అయితే, నష్ట తీవ్రత కంటే.. ప్రత్యర్థులపై మన స్పందన ఎలా ఉందనేది ముఖ్యం. కేవలం మూడు రోజుల్లోనే సమర్థమంతంగా, పౌరులకు ఎలాంటి నష్టం కలిగించకుండా మేం స్పందించాం' అని చౌహాన్ పేర్కొన్నారు. ఈసందర్భంగా భారత్ దీర్ఘకాల యుద్ధాలను ఎప్పుడూ కోరుకోదని.. అది దేశ అభివృద్ధిని మందగిస్తుందన్నారు. అలాగే రక్షణ రంగంలో ఆటోమేషన్ విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
పాక్ ప్రచారం తప్పు..
ఆరు యుద్ధ విమానాలను కూల్చామంటూ పాక్ చేస్తోన్న ప్రచారం పూర్తిగా తప్పు అని సీడీఎస్ కొట్టిపారేశారు. యుద్ధ విమానాలను నేలకూల్చిన అంశం ముఖ్యం కాదని అంతర్జాతీయ మీడియాతో మాట్లాడారు. అలాగే ఆ విమానాల సంఖ్యను వెల్లడించలేదు.



# కొమిరిశెట్టి మాణిక్ రావుకు ఘన నివాళి




మాణిక్ రావుకు నివాళులర్పిస్తున్న సాయిబాబా

**ఖాజాగూడలో అన్నదాన కార్యక్రమం**

ఈకబురు, శేరిలింగంపల్లి : కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి మాజీ మండల అధ్యక్షుడు, రిటైర్డ్ అల్విన్ సెక్రటరీ కీర్తిశేషులు కొమిరిశెట్టి మాణిక్ రావు తృతీయ వర్ధంతిని శనివారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్ రావు కుటుంబ సభ్యులు, ఖాజాగూడ వాసులు ఘన నివాళి అర్పించారు. బీఆర్ఎస్ శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఈ కార్యక్రమంలో పాల్గొని తన చిన్నాన్న మాణిక్ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ పేద వర్గాల సంక్షేమం కోసం మాణిక్ రావు చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో కొమిరిశెట్టి కుటుంబ సభ్యులు, ఖాజాగూడ గ్రామస్థులు, పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

# జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడేను కలిసిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



జోనల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పిస్తున్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



నానక్ రాంగూడలో పర్యటిస్తున్న గచ్చిబౌలి కార్పొరేటర్

**గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి**

ఈకబురు, శేరిలింగంపల్లి : జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి కమిషనర్ కమిషనర్, ఐఏఎస్ హేమంత్ భోర్కడేను శనివారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి కలిశారు. జోనల్ కార్యాలయంలో కమిషనర్ ను కలిసి గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. డివిజన్ పరిధిలో నూతనంగా చేపట్టనున్న అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. డివిజన్ పరి ధిలోని పరిధిలోని చాలా ప్రాంతాల్లో వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు డివిజన్ పరిధిలోని నానక్ రాంగూడ ,నేతాజీ నగర్, రాయదుర్గం, నల్లగండ్ల హుడా కాలనీలలో సీసీ రోడ్లు దెబ్బ తినడం వల్ల చిన్న పాటి వర్షానికే గుంతలలో నీరు నిలిచి స్థానిక ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు. తక్షణమే నూతన రోడ్లు వేయించాలని కోరారు. గచ్చిబౌలి డివిజన్ పూర్తిగా ఐటి కారిడార్ ప్రాంతం కావడంతో రోజురోజుకు జనాభా పెరుగుతుందని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. అంతకుముందు కార్పొరేట్ గంగాధర్ రెడ్డి డివిజన్ పరిధిలోని నానక్ రాంగూడలో పర్యటించారు. జిహెచ్ఎంసి అధికారులు, స్థానికులు, నాయకులతో కలిసి గ్రామంలో పాదయాత్ర నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైనంత త్వరలో స్థానిక సమస్యలను మొత్తం పరిష్కరిస్తారని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ రషీద్, గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షుడు శివ సింగ్, సీనియర్ నాయకులు మీన్ లాల్ సింగ్, రంజిత్ సింగ్, కైలాష్ సింగ్, అనంత్ రెడ్డి, నరసింహ, శ్రీనివాస్ రెడ్డి, కవిత సంతోష్, శేఖర్, సుమన్ లతో పాటు స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీజేఎఫ్ రజతోత్సవ వేడుకలకు తరలివెళ్లిన శేరిలింగంపల్లి జర్నలిస్టులు


## రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన టీజేఎఫ్ : పైళ్ల విఠల్ రెడ్డి



ర్యాలీగా టీజేఎఫ్ రజతోత్సవ వేడుకలకు తరలివెళ్తున్న జర్నలిస్టులు

ఈకబురు, శేరిలింగంపల్లి : హైదరాబాదులోని జలవిహార్ లో నిర్వహించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) 25 వసంతాల సంబురాల కార్యక్రమానికి శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు.శనివారం చందానగర్ పీజేఆర్ స్టేడియంలో పోస్టర్ ను విడుదల చేసిన అనంతరం వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు పైళ్ల విఠల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షులు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉప్పరి రమేష్ సాగర్ లు పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర నాయకులు పైళ్ల విఠల్ రెడ్డి మాట్లాడుతూ 2001లో ఏర్పడ్డ తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. తెలంగాణ కోసం కొట్లాడి రక్తం చిందించిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం పలువురు జర్నలిస్టులు ఆత్మ బలిదానాలు చేశారని పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వ దమనకాండపై తమ కళాలతో ఎండగట్టారని తెలిపారు. జర్నలిస్టులపై ఉక్కుపాదం మోపిన పాలకులపై తిరుగుబాటు చేశారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం 25 వసంతాల సంబురాలు జరుపుకోవడం గర్వంగా ఉందని అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమం నుంచి నేటి వరకు తెలంగాణ కోసం పోరాడుతున్న టీజేఎఫ్ ప్రస్థానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సలహాదారు పులి అమృత్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు కె.శ్రీనివాస్ గౌడ్, అశోక్ యాదవ్, టెంజు సలహాదారు జి.రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి పుట్ట వినయ్ కుమార్ గౌడ్, టెంజు శేరిలింగంపల్లి ప్రధాన కార్యదర్శి కె .కిషోర్, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టు నాయకులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# దేశంలో 2 వేలు దాటిన కొవిడ్ కేసులు



**దేశంలో మొత్తం 2710 కొవిడ్ కేసులు నమోదైనట్లు ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు.**

**ఈ కబురు: దేశంలో మళ్లీ కొవిడ్ కేసులు కలకలం రేపుతున్నాయి. దేశంలో మొత్తం 2,710 యాక్టివ్ కేసులు నమోదైనట్లు ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. గత వారం రోజులుగా కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక వంటి పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నట్లు పేర్కొన్నారు. కేరళలో అత్యధిక కేసులు వస్తున్నట్లు తెలిపారు. మహారాష్ట్ర, ఢిల్లీ తరువాత స్థానంలో ఉన్నాయి. నాలుగు రోజుల్లోనే కేసులు వేగంగా పెరిగినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. దేశంలో మే 26న మొత్తం 1,010 కేసులు నమోదవగా.. మే 30 నాటికి మొత్తం 2,710కు పెరిగినట్లు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ వెల్లడించింది. కరోనా కొత్త వేరియంట్లపై భయాందోళనలు అవసరం లేదని.. ఇన్ఫెక్షన్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.**

**రాష్ట్రాల వారీగా కొవిడ్ కేసులు ఇలా..**

**డేటాబోర్డులో వెల్లడించిన సమాచారం ప్రకారం.. దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 2,710గా ఉండగా, కేరళలో అత్యధికంగా 1,147 కేసులు నమోదయ్యాయి. మహారాష్ట్రలో 424, ఢిల్లీలో 294, గుజరాత్‌లో 223, తమిళనాడులో 148, కర్ణాటకలో 148, పశ్చిమబెంగాల్‌లో 116, రాజస్థాన్‌లో 51 కేసులు, ఉత్తరప్రదేశ్‌లో 42, పుదుచ్చేరిలో 25, హరియాణాలో 20, ఆంధ్రప్రదేశ్‌లో 16, మధ్యప్రదేశ్‌లో 10, గోవాలో 7, ఒడిశా, పంజాబ్, జమ్మూకశ్మీర్‌లలో ఒక్కో రాష్ట్రంలో నాలుగు చొప్పున కేసులు నమోదయ్యాయి. తెలంగాణ, అరుణాచల్ ప్రదేశ్, చండీగఢ్ రాష్ట్రాలలో ఒక్కో రాష్ట్రంలో మూడు కేసులు నమోదవగా.. మిజోరం, అస్సాంలలో చెరో ఇద్దరు ఈ ఇన్ఫెక్షన్ బారిన పడినట్లు తెలుస్తోంది.**

# ‘జీఎస్టీ రిజిస్ట్రేషన్‌లో అవినీతి’.. లింక్డిన్ పోస్ట్‌పై స్పందించిన నిర్మలా సీతారామన్‌సీతారామన్

**జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అవినీతిపై సామాజిక మాధ్యమాల్లో వచ్చిన పోస్ట్‌పై కేంద్రమంత్రి స్పందించారు.**



ఈ కబురు: జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అవినీతి జరుగుతోందంటూ వచ్చిన సోషల్‌మీడియా పోస్ట్‌పై కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ స్పందించారు. జీఎస్టీ నంబర్‌ను పొందేందుకు తాను ‘అవినీతికి’ పాల్పడబోతున్నానంటూ ఓ వ్యక్తి చేసిన పోస్ట్ వైరల్‌గా మారిన నేపథ్యంలో ఆమె ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రజా సమస్యలపై సత్వరమే స్పందిచాలని క్షేత్రస్థాయి అధికారులకు సూచించారు. అంతకుముందు కేంద్ర పరోక్ష పన్నుల బోర్డు కూడా కూడా తన స్పందన తెలియజేసింది. ఇంతకీ ఏం జరిగిందంటే.? జీఎస్టీ రిజిస్ట్రేషన్ గురించి వినోద్ గుప్తా అనే వ్యక్తి లింక్డిన్‌లో ఓ పోస్ట్ పెట్టారు. తన భార్య, కుమార్తె కలిసి నెలకొల్పిన సంస్థకు జీఎస్టీ నంబర్ కోసం తాను దరఖాస్తు చేశానని, 20 రోజులు దాటినా నంబర్ రాలేదని ఆరోపించారు. అభ్యంతరాలు వస్తున్నా జీఎస్టీ నంబర్ రాలేదని తెలిపారు. జీఎస్టీ నంబర్ పొందడం కోసం తాను లంచం ఇవ్వనున్నట్టు తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

ట్యాక్స్ నిపుణులు అభిషేక్ రాజారామ్ ఈ అంశంపై ఎక్స్ వేదికగా స్పందించారు. వినోద్ గుప్తా పోస్ట్ స్క్రీన్ షాట్‌ను కోట్ చేస్తూ.. జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అవినీతి గురించి సీబీఐసీకి తెలీడం లేదని పేర్కొన్నారు. ఉన్నతస్థాయి ఉద్యోగులే జోక్యం చేసుకుని దేశంలోని ఈ అవినీతి నుంచి కాపాడాలంటూ పోస్ట్ పెట్టారు. సీబీఐసీని ట్యాగ్ చేశారు. దీంతో పరోక్ష పన్నుల బోర్డు సత్వరమే స్పందించి వివరణ ఇచ్చింది. గుప్తా దరఖాస్తు మే 26న ఫైల్ చేశారని, ఇది దిల్లీ స్టేట్ జీఎస్టీకి అసైన్ చేశారని పేర్కొంది. అయితే రెంట్ అగ్రిమెంట్‌పై సంతకం చేసిన వ్యక్తికి సంబంధించిన వివరాలను పూర్తిగా పేర్కొనకపోవడంతో దరఖాస్తు పెండింగ్‌లో ఉందని తెలిపింది. ఇదే విషయాన్ని దరఖాస్తుదారుకు కూడా తెలియజేశామని వెల్లడించింది. పెండింగ్ వివరాలు అందితే సంబంధిత అధికారులు ప్రక్రియను పూర్తి చేస్తారని పేర్కొంది. వాస్తవాలు తెలుసుకోకుండా అసత్యాలు ప్రచారం చేయొద్దని హితవు పలికింది. ఈ పోస్ట్‌పై నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. పన్ను చెల్లింపుదారులకు సేవలందించడంతో పాటు వారిని నమ్మకాన్ని చూరగొనడం కూడా ముఖ్యమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది పారదర్శకంగా వ్యవహరించడంతో పాటు తక్షణమే స్పందించాలని సూచించారు.

# తలుపులు వేసుకోవడం మర్చిపోవద్దు..

## మెక్రాన్ దంపతుల గొడవపై ట్రంప్



ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ దంపతులకు సంబంధించి ఇటీవల వైరల్ అయిన వీడియోపై తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు.

ఈ కబురు: ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ముఖాన్ని ఆయన సతీమణి బ్రిగెట్టా నెట్టినట్టుగా ఉన్న ఓ వీడియో ఇటీవల వైరల్ అయిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. అలాంటివి జరిగేటప్పుడు తలుపులు వేసి ఉన్నాయో, లేదో చూసుకోవాలన్నారు.

ఓవల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఇటీవల వైరల్ అయిన వీడియోపై స్పందించాలని ఓ విలేకరి ట్రంప్‌ను కోరారు. దీనిపై ట్రంప్ స్పందిస్తూ.. దీనిగురించి తాను నేరుగా మెక్రాన్‌తోనే మాట్లాడానని, అంతా బాగానే ఉందని తెలిపారు. ఈసందర్భంగా ‘అలాంటి ఘటనలు జరిగినప్పుడు తలుపులు వేసి ఉన్నాయో, లేదో ఒకసారి గమనించుకోవాలి’ అని ట్రంప్ చమత్కరించారు. మెక్రాన్ బ్రిగెట్టాల మధ్య అభిప్రాయభేదాలు వచ్చాయని ఇటీవల ఫ్రెంచ్ మీడియాలో వార్తలొచ్చాయి. వియత్నాం పర్యటనకు వెళ్లిన ఈ దంపతుల మధ్య హనోయ్ విమానాశ్రయంలో జరిగిన ఘటనే అందుకు కారణం. విమానం హనోయ్‌లో దిగిన తరవాత.. ఒక అధికారి తలుపును తెరిచినప్పుడు మెక్రాన్ ఎవరితోనో మాట్లాడుతున్నట్లు కనిపించింది. అంతలోనే ఎర్రని స్లీవ్స్ ధరించిన రెండు చేతులు మెక్రాన్‌ను నెట్టివేశాయి. ఆయన వెంటనే తలతిప్పి వెనక్కి జరిగారు. ఈ దృశ్యం రికార్డు అవుతున్నట్లు గమనించి చిరునవ్వుతో చేయి ఊపారు. ఆ తరువాత ఫొటోల్లో మెక్రాన్, ఎర్రని జాకెట్ వేసుకొని బ్రిగెట్టా విమానం మెట్ల వరుసపై కనిపించారు. భార్య చేతిని పట్టుకోవడానికి మెక్రాన్ ప్రయత్నించినా ఆమె ఇష్టపడలేదు. తరువాత ఇద్దరూ కలసి మెట్లు దిగి ఎర్రతివాచీ మీద పక్కపక్కనే నడిచారు. ఈ వీడియో దృశ్యాలు నెట్టింట తెగ చక్కర్లు కొట్టాయి.

ఆ తర్వాత మెక్రాన్ దీనిపై స్పందించారు. ఆ సందర్భాన్ని ప్రిఒక్కరూ తప్పుగా అర్థం చేసుకున్నారని వివరించారు. తమ మధ్య ఎలాంటి గొడవ లేదని, అది తమ మధ్య జరిగిన సరదా సన్నివేశమని అన్నారు. దీనిచుట్టూ స్టోరీలు అల్లడంపై మండిపడ్డారు. ‘‘ఆ వీడియోల్లో నేను ఒక టిష్యూ తీసుకున్నాను. ఒకరికి షేక్ హ్యాండ్ ఇచ్చాను. నా భార్యతో జోక్ చేశాను. ఇది మా మధ్య ఎప్పుడూ జరిగేదే’’ అని వివరణ ఇచ్చారు.

# కాంగ్రెస్‌తోనే అడవి బిడ్డలకు ఆత్మగౌరవం



**గిరిజనుల ఆత్మగౌరవం, సమ సమాజ స్థాపన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.**

ఈ కబురు, కొత్తగూడెం; న్యూస్‌టుడే, పాల్వంచ గ్రామీణం: గిరిజనుల ఆత్మగౌరవం, సమ సమాజ స్థాపన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. పదేళ్ల భారాస పాలనలో ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులనూ ఖర్చు చేయలేదని విమర్శించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కిన్నెరసానిలో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ బునియాది కార్యకర్తల సమ్మేళనం, శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ‘‘ప్రజా ప్రభుత్వంలో ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు తు.చ. తప్పకుండా ఖర్చు చేస్తున్నాం. ఇప్పటికే రూ.17,169 కోట్లు కేటాయించాం. గతంలో ఖర్చు చేయని రూ.1,296 కోట్లను క్యారీ ఫార్వర్డ్ చేశాం. రాజీవ్ యువ వికాసం పథకంలో గిరిజనులకు ప్రత్యేకంగా రూ.1,000 కోట్లు కేటాయిస్తున్నాం. ఇది దేశ చరిత్రలో రికార్డుగా నిలుస్తుంది. భూమిలేని ఎస్టీలకు 6.70లక్షల ఎకరాలను గతంలో కాంగ్రెస్ సర్కారు పంపిణీ చేస్తే భారాస ప్రభుత్వం వాటిని దున్నుకోనీయకుండా అడ్డుకుంది. గిరిజనుల భూములకు సాగు నీరందించేందుకు ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని ప్రారంభించాం. ఇందుకోసం రూ.12,500 కోట్లు కేటాయించాం’’ అని వివరించారు.

భారాస హయాంలో గిరిజనులకు అన్యాయం: మంత్రి పొంగులేటి

నాటి ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో సుమారు 25లక్షల ఎకరాల ఎసైన్డ్ భూములను గిరిజనులకు పంపిణీ చేస్తే..భారాస హయాంలో ఆ పార్టీ నాయకులు ఆ భూములను పక్కదోవ పట్టించారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. గిరిజనుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక పథకాలు ప్రవేశపెడుతోందన్నారు. అంతకుముందు కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల ఆవరణలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి శ్రమదానం చేశారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ ఈ ప్రాంగణంలో మొక్క నాటారు. తెలంగాణలో 90సీట్లతో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల నాటికి భారాస కనుమరుగవుతుందని తెలిపారు. గిరిజనులకు పీసీసీ కార్యవర్గంలో సముచిత స్థానం కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యేలు కనకయ్య, వెంకటేశ్వర్లు, రాందాస్‌నాయక్, ఆదినారాయణ, వెంకట్రావ్, రాగమయి, రామచంద్రునాయక్, భద్రాద్రి కొత్తగూడెం డీసీసీ అధ్యక్షుడు



# వాయిస్ కమాండ్స్‌తో క్షణాల్లో ట్రైన్ టికెట్ బుకింగ్..!

రైలు టికెట్ బుకింగ్, క్యాన్సిల్ లాంటి సేవల్ని మరింత సులభతరం చేసేందుకు ఐఆర్‌సీటీసీ ఆస్క్ దిశా 2.0 వర్చువల్ అసిస్టెంట్ తీసుకొచ్చింది. అదెలా పనిచేస్తుందంటే?
తరచూ రైల్లో ప్రయాణిస్తుంటారా? టికెట్ బుకింగ్ చేయాలన్నా, క్యాన్సిల్ చేయాలన్నా కష్టంగా భావిస్తున్నారా? అయితే ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ తీసుకొచ్చిన ఏఐ ఆధారిత వర్చువల్ అసిస్టెంట్ గురించి మీకు తెలుసా? ఐఆర్‌సీటీసీ సేవల్ని సులభతరం చేసేందుకు ఇండియన్ రైల్వే 'ఆస్క్ దిశా 2.0' ను ప్రవేశపెట్టింది. దీని సాయంతో రైలుకు సంబంధించిన పనుల్నీ ఒక్క క్లిక్‌తో సులువుగా చేసుకోవచ్చు.
ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా 'ఆస్క్ దిశా 2.0' చాట్‌బాట్‌ను యాక్సెస్ చేయొచ్చు. వాయిస్ కమాండ్ల సాయంతోనూ కావాల్సిన సమాచారం అందించడం దీని ప్రత్యేకత. ఇంగ్లీష్, హిందీ, గుజరాతీ వంటి భాషలకు ఈ వాయిస్ కమాండ్ సపోర్ట్ చేస్తుంది. ఐఆర్‌సీటీసీ పాస్‌వర్డ్ లేకుండా ఓటీపీ సాయంతో టికెట్ పొందే సదుపాయం ఉంది. క్యాన్సిలేషన్ లేదా ఫెయిల్ ట్రాన్సాక్షన్లకు క్విక్ రిఫండ్ పొందేందుకు ఇది సాయపడుతుంది. భవిష్యత్తులో వేగవంతమైన బుకింగ్‌ల కోసం ప్రయాణికుల వివరాల్ని సేవ్ చేస్తుంది.
బ్రౌజర్‌లో ఆస్క్ దిశా 2.0 అని టైప్ చేయగానే సంబంధిత వెబ్‌పేజ్ లింక్ ఓపెన్ అవుతుంది. దానిపై క్లిక్ చేయగానే టికెట్ బుకింగ్‌కు సంబంధించిన స్క్రీన్ ప్రత్యక్షమవుతుంది. దాని సాయంతో మీ ప్రయాణానికి తగినట్లు ట్రైన్ బుక్ చేసుకోవచ్చు. కిందనే సెర్చ్‌బార్, వాయిస్ కమాండ్స్ ఇచ్చేందుకు మైక్ ఐకాన్ ఉంటుంది. అక్కడే సెర్చ్ బార్‌లో వాయిస్ అలాగే కిందకు స్క్రోల్ చేయగానే.. రిఫండ్ స్టేటస్, క్యాన్సిల్ టికెట్, పీఎన్ఆర్ స్టేటస్, బుకింగ్ హిస్టరీ.. ఇలా అనేక ఆప్షన్లు కనిపిస్తాయి. వాటిని సింగిల్ క్లిక్‌తో యాక్సెస్ చేయొచ్చు. ఉదాహరణకు మీరు రిఫండ్ స్టేటస్ చెక్ చేద్దామనుకుంటే ఆ బటన్‌పై క్లిక్ చేయగానే స్క్రీన్‌పై మూడు ఆప్షన్లు కనిపిస్తాయి. టికెట్ క్యాన్సిలేషన్, ఫెయిల్డ్ ట్రాన్సాక్షన్, టికెట్ డిపాజిట్ రిసిప్ట్.. అని ఉంటాయి. వీటిలో ఒక దాన్ని ఎంచుకోగానే పీఎన్ఆర్ నంబర్ అడుగుతుంది. ఆ నంబర్ ఎంటర్ చేయాలి. అంతే వెంటనే స్క్రీన్‌పై రిఫండ్ స్టేటస్ దర్శనమిస్తుంది. **








# సుజుకి ఈయాక్సెస్ vs హోండా యాక్టివా ఈ: రేంజ్ & ధరలు

**సుజుకి మోటార్‌సైకిల్ కంపెనీ ఇండియన్ మార్కెట్లో తన మొట్టమొదటి ఎలక్ట్రిక్ స్కూటర్ 'ఈ-యాక్సెస్'ను త్వరలోనే లాంచ్ చేయనుంది. ఇది దేశీయ విఫణిలో లాంచ్ అయిన తరువాత హోండా యాక్టివా ఈ ఎలక్ట్రిక్ స్కూటర్‌కు ప్రధాన ప్రత్యర్థిగా ఉంటుంది. ఈ కథనంలో ఈ రెండు స్కూటర్లకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తెలుసుకుందాం.**


**స్పెసిఫికేషన్స్**
రెండు స్కూటర్లు ఫ్యామిలీ ఓరియెంటెడ్ స్కూటర్లు. కాబట్టి ఇవి చాలా సింపుల్ డిజైన్ పొందుతాయి. యాక్టివా ఈ స్కూటర్ 6 కిలోవాట్ మోటార్ మోటారుతో శక్తినిస్తుంది. ఇందులో 1.5 కిలోవాట్ బ్యాటరీలు రెండు ఉంటాయి. ఇవి ఒక సింగిల్ ఛార్జితో 102 కిమీ రేంజ్ అందిస్తాయి. దీని టాప్ స్పీడ్ 80 కిమీ/గం. సుజుకి ఈ యాక్సెస్ విషయానికి వస్తే.. ఇందులో 3.072 కిలోవాట్ లిథియం ఫాస్ఫేట్ బ్యాటరీ ఉంటుంది. ఇది 95 కిమీ రేంజ్ అందిస్తుంది. ఈ స్కూటర్ 4.1 కిలోవాట్ బ్యాటరీ ద్వారా 15 న్యూటన్ మీటర్ టార్క్ అందిస్తుంది. దీని టాప్ స్పీడ్ 71 కిమీ/గం.

**ఫీచర్స్**
సుజుకి ఈ యాక్సెస్ స్కూటర్.. ఎల్ఈడీ లైటింగ్, రెండు చివర్లలో 12 ఇంచెస్ అల్లాయ్ వీల్స్, 765 మిమీ ఎత్తైన సీటు, 122 కేజీల బరువు ఉంటుంది. ఈ స్కూటర్ ముందు డిస్క్ బ్రేక్, వెనుక డ్రమ్ బ్రేక్ ఉన్నాయి. బ్లూటూత్/యాప్ కనెక్టివిటీతో పాటు 4.2 ఇంచెస్ కన్సోల్, మూడు రైడింగ్ మోడ్‌లు, ఛార్జింగ్ పోర్ట్ మొదలైనవి కూడా ఇందులో ఉన్నాయి.
హోండా యాక్టివా ఈ స్కూటర్ విషయానికి వస్తే.. ఇందులో 7 ఇంచెస్ TFT స్క్రీన్‌తో పాటు ఆప్షనల్ హోండా రోడ్ సింక్ యాప్ కనెక్టివిటీ, మూడు రైడింగ్ మోడ్‌లు, రివర్స్ మోడ్, ఫుల్ ఎల్ఈడీ లైటింగ్ మొదలైనవి ఉన్నాయి.


**ఛార్జింగ్ డీటైల్స్**
ఛార్జింగ్ విషయంలో మాత్రం రెండు స్కూటర్లు భిన్నంగా ఉంటాయి. పోర్టబుల్ ఛార్జర్‌ని ఉపయోగించి, సుజుకి ఇయాక్సెస్‌ను 4 గంటల 30 నిమిషాల్లో 80 శాతం, 6 గంటల 42 నిమిషాల్లో 100 శాతానికి ఛార్జ్ చేయవచ్చు. DC ఫాస్ట్ ఛార్జర్ ద్వారా 1 గంట 12 నిమిషాల్లో 80 శాతం & 2 గంటల 12 నిమిషాల్లో పూర్తి ఛార్జ్ అవుతుంది. 'హోండా యాక్టివా ఈ'లో బ్యాటరీని సబ్‌స్క్రిప్షన్‌గా అందిస్తుంది. దీనికి ఛార్జ్ చేయదగిన బ్యాటరీలు లేవు కాబట్టి, మార్చుకోగల బ్యాటరీలు మాత్రమే ఉంటాయి. ప్రాథమిక ప్లాన్ నెలవారీ అద్దె రూ. 1,999 + GSTతో వస్తుంది, దీని ద్వారా 35 kWh ఎనర్జీ లభిస్తుంది. ఈ స్కూటర్ రోజుకు 40 కిలోమీటర్లు లేదా అంతకంటే తక్కువ దూరం ప్రయాణించే రైడర్‌లకు ఉపయోగకరంగా ఉంటుంది.

**ధరలు**
హోండా యాక్టివా ఈ స్కూటర్ రెండు వేరియంట్లలో లభిస్తుంది. అవి స్టాండర్డ్, రోడ్ సింక్. వీటి ధరలు వరుసగా రూ. 1.17 లక్షలు, రూ. 1.52 లక్షలు (ఎక్స్ షోరూమ్). అయితే కంపెనీ.. సుజుకి ఈయాక్సెస్ ధరలు ఇంకా వెల్లడించలేదు. అయితే దీని ధర రూ. 1.0 నుంచి రూ. 1.20 లక్షల మధ్య ఉండే అవకాశం ఉంటుంది.

# ఒకే స్టేటస్ ఇమేజ్‌లో ఆరు ఫొటోలు.. వాట్సాప్ కొత్త అప్‌డేట్




మెటా కంపెనీ ఆధ్వర్యంలోని ప్రముఖ ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్ వాట్సాప్ తన వినియోగదారులకు కొత్త అప్‌డేట్ అందుబాటులోకి తీసుకొచ్చింది. వ్యక్తిగత సమాచారంతోపాటు వేడుకలు, ఇతర జ్ఞాపకాలను ముఖ్యమైన వారితో పంచుకోవడానికి వాట్సాప్ స్టేటస్‌ను గతంలోనే తీసుకొచ్చింది. అయితే అందులో ఇప్పటివరకు కేవలం ఒకే ఇమేజ్‌ను అప్‌లోడ్ చేసే వీలుండేది. తాజాగా వాట్సాప్ తీసుకొచ్చిన అప్‌డేట్‌తో స్టేటస్ ఇమేజ్‌లో గరిష్ఠంగా ఆరు ఇమేజ్‌లను అప్‌లోడ్ చేసేలా వెసులుబాటు కల్పించింది. ఈమేరకు మే 30న కొత్త అప్‌డేట్ అందించింది. స్టేటస్ ద్వారా యూజర్లు మరింత సృజనాత్మకంగా తమ ఇమేజ్‌లను ఇతరులతో పంచుకునేందుకు అవకాశం కల్పించింది. కొత్తగా లేఅవుట్లు, మ్యూజిక్, ఫొటో స్టిక్కర్లు.. వంటి ఫీచర్లతో 'యాడ్ యువర్స్' ఆప్షన్ ద్వారా ఇమేజ్‌లను యాడ్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తుంది. వినియోగదారులు సులభంగా ఉపయోగించేలా ఎడిటింగ్ టూల్‌స్‌తో గరిష్ఠంగా ఆరు ఫోటోలను ఒకే ఇమేజ్ స్టేటస్‌లో పొందుపరిచేలా లేఅవుట్‌ను రూపొందించారు. యూజర్లు ఇమేజ్‌లన్నింటినీ ఒకే ఫ్రేమ్‌లో ఎలా చూపించాలనుకుంటున్నారో సరిగ్గా అమర్చుకుంటే సరిపోతుంది. దీనికి అదనంగా మ్యూజిక్‌ను యాడ్ చేసుకోవచ్చు. వినియోగదారుల మానసిక స్థితిని అనుసరించి ట్యూన్ సెట్ చేయవచ్చు. దాంతోపాటు మ్యూజిక్ స్టిక్కర్‌ను ఉపయోగించవచ్చు. ఈ కొత్త ఫీచర్‌ను ఉపయోగించాలంటే వాట్సాప్‌ను అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుందని గుర్తుంచుకోవాలి.



# 6000 మంది ఉద్యోగుల తొలగింపు అందుకే: సత్య నాదెళ్ల



మైక్రోసాఫ్ట్ ఇటీవల దాదాపు 6,000 మంది ఉద్యోగులను, అంటే దాని ప్రపంచ శ్రామిక శక్తిలో దాదాపు 3 శాతం మందిని తొలగించింది.. అసలు కంపెనీ ఇంతమందిని ఎందుకు తొలగించింది అనే విషయాన్ని సీఈఓ సత్యనాదెళ్ళ వివరించారు.
ఇటీవల ఉద్యోగులతో జరిగిన టౌన్ హాల్ సమావేశంలో సత్యనాదెళ్ళ మాట్లాడుతూ.. ఉద్యోగులను తొలగించడానికి ప్రధాన కారణం పనితీరు సరిగ్గా లేకపోవడం కాదు. సంస్థ పునర్వ్యవస్తీకరణలో భాగంగానే ఉద్యోగుల తొలగింపులు చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు.
పోటీ ప్రపంచంలో మైక్రోసాఫ్ట్ కంపెనీ తన కోపైలెట్ ఏఐ అసిస్టెంట్‌లను మరింత వేగంగా వినియోగదారులకు చేర్చడం మీద కూడా దృష్టి సారించింది. దీనికోసం కొన్ని సంస్థలతో.. ఒప్పందాలను కూడా కుదుర్చుకుంది. ఏఐ టూల్స్ వాడకం మాత్రమే కాకుండా.. ఇందులో ఉద్యోగులకు సైతం శిక్షణ ఇవ్వాల్సిన ఉందని సత్యనాదెళ్ళ వివరించారు.
మైక్రోసాఫ్ట్ ఈ సంవత్సరం ఏఐ మౌలిక సదుపాయాలలో 80 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది. ఇందులో ఏఐ సామర్థ్యాలను విస్తరించడం మాత్రమే కాకుండా.. వివిధ ప్లాట్‌ఫామ్‌లు, సేవలలో దాని కోపైలట్ ఏఐ అసిస్టెంట్‌లను ప్రవేశపెట్టడం వంటివి ఉన్నాయి.
మైక్రోసాఫ్ట్ చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ 'అపర్ణ చెన్నప్రగడ' కూడా ఇదే కార్యక్రమంలో పాల్గొన్నారు. కోడింగ్ లేదా కంప్యూటర్ సైన్స్ అధ్యయనం వాడుకలో లేకుండా పోతుందనే ఆలోచనలను గురించి మాట్లాడుతూ.. "కంప్యూటర్ సైన్స్ చదవకూడదనే లేదా కోడింగ్ చనిపోయిందనే భావన ఏ మాత్రం సరైంది కాదు, ఇందులో ఉద్యోగాలకు ఎటువంటి డోకా లేదని.. భవిష్యత్తు కూడా బాగుంటుందని ఆమె భరోసా ఇచ్చారు.

# జీవితాన్ని నాశనం చేసే పదం ఇదే: రాబర్ట్ కియోసాకి హెచ్చరిక

ప్రముఖ ఆర్థిక విద్యావేత్త రాబర్ట్ కియోసాకి పేరు చెప్పగానే.. ముందుగా గుర్తొచ్చేది ఆయన రాసిన 'రిచ్ డాడ్ పూర్ డాడ్' పుస్తకమే. ఈ మధ్యకాలంలో బంగారం ధరలు భారీగా పెరిగిపోతాయి, ఆర్థిక సంక్షోభం రానుంది అని సంచనల ప్రకటనలు చేసిన.. ఈయన మరో గొప్ప మాట సెప్పరూ. జీవితాన్ని నాశనం చేసే పదం, అన్నినీటికంటే ప్రమాదమైంది ఏదనే విషయాన్ని స్పష్టం చేశారు. జీవితాన్ని అన్నింటికంటే ఎక్కువ నాశనం చేసేది 'రేపు' అని వాయిదా వేయడం. వాయిదా వేయడం వల్ల కలిగే నష్టాల గురించి చెబుతూ.. పెట్టుబడి పెట్టడానికి, రుణాలను పరిష్కరించడానికి లేదా ఆర్థిక సవాళ్లను ఎదుర్కోవడానికి వేచి ఉండటం ఒక వ్యక్తి ఆర్థిక భవిష్యత్తును గణనీయంగా దెబ్బతీస్తుందని, ఆలస్యం చిన్న సమస్యలను సైతం అధిగమించ లేని అడ్డంకులను తీసుకొస్తుందని పేర్కొన్నారు. రిచ్ డాడ్ పూర్ డాడ్ ద్వారా అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన కియోసాకి.. దశాబ్దాలుగా ఆర్థిక అక్షరాస్యత, సాధికారత & తక్షణ చర్య వంటి వాటి గురించి చెబుతూనే ఉన్నారు. పెట్టుబడులు లేదా ఆర్థిక విద్యను ఆలస్యం చేయడం వల్ల అవకాశాలు కోల్పోయే అవకాశం ఉందని, ఇది కాలక్రమేణా గణనీయమైన నష్టాలకు దారితీస్తుందని అతని బోధనలు నిరంతరం హైలైట్ చేస్తాయి. రేపు అన్న పదం కేవలం అప్పటికి ఉపశమనం కలిగించవచ్చు. కానీ ఇది బరువును పెంచేస్తుంది. వాయిదా లేదా ఆలస్యం అనేది కేవలం ఒక తాత్విక అంశం



కాదు. ఇది మారుతున్న ఆర్థిక వాతావరణంలో లోతుగా ప్రతిధ్వనించే ఆచరణాత్మక హెచ్చరిక. 'రేపు' అనే పదం చిన్నదే కావచ్చు, కానీ పెద్ద ప్రమాదాన్ని తీసుకొస్తుంది. ఇది ఒకరి ఆర్థిక భవిష్యత్తును నిశ్శబ్దంగా దెబ్బతీస్తుంది.2024 2025 అంతటా, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, మార్కెట్ అనూహ్యత ప్రపంచవ్యాప్తంగా చాలా కుటుంబాలపై విపరీతమైన ఒత్తిడిని కలిగించాయి. కియోసాకి సలహాను పాటించిన వ్యక్తులు, రుణాన్ని నిర్వహించడం, అత్యవసర పొదుపులను సృష్టించడం లేదా వ్యూహాత్మకంగా పెట్టుబడి పెట్టడం ద్వారా వారి ఆర్థిక పరిస్థితులను ముందుగానే పరిష్కరించుకున్న వ్యక్తులు, సాధారణంగా చర్యను వాయిదా వేసిన వారి కంటే ఈ తుఫానులను మరింత విజయవంతంగా ఎదుర్కొన్నారు. ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి "రేపు"పై ఆధారపడిన వారు ఇప్పుడు చాలా దారుణమైన పరిస్థితుల్లో ఉన్నారు. అప్పుల్లో కూరుకుపోయారు.. ఆర్థిక స్వాతంత్ర్యానికి దూరంగా ఉన్నారని పలువురు చెబుతున్నారు.



# దానికి నేనెన్నడూ భయపడలేదు: కంగనారనౌత్ ఆసక్తికర వ్యాఖ్యలు

వయసు మీదపడిపోతుందనే భయంలేని కెరీర్‌లో కొనసాగుతుండటం సంతోషంగా ఉందని భాజపా ఎంపీ కంగన అన్నారు. సినిమా పరిశ్రమలో ఏజ్ టాపిక్ ఏదోరకంగా నడుస్తూనే ఉంటుంది. ముఖ్యంగా హీరోయిన్ల కెరీర్ విషయంలో ఇది పెద్ద ప్రభావమే చూపిస్తుంటుంది. ఇప్పుడు ఇదే అంశంపై కంగనా రనౌత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చిత్రసీమ కంటే రాజకీయరంగమే వయసుమీద పడుతోన్న మహిళల పట్ల దయతో ఉందని అభిప్రాయపడ్డారు."ఆధ్యాత్మిక భావన నిండిన నా మనసు వయసు గురించి ఎప్పుడూ భయపడలేదు. కానీ నా చిత్రపరిశ్రమకు చెందిన వ్యక్తులు తెల్లజుట్టు చూడగానే.. భయపడిపోయి, కలర్ స్ప్రేలు ఉపయోగిస్తారు. ఈ వయసు ప్రభావం లేని ప్రదేశంలో ఉండటం సంతోషంగా ఉంది. వయసు పెరగడం కూడా ఓ ఆనందమే. సినిమా పరిశ్రమలో కంటే రాజకీయాలు వృద్ధ మహిళ పట్ల దయతో ఉంటాయని అనుకుంటున్నారా..? నా సమాధానమైతే అవుననే" అంటూ ఇన్‌స్టా స్టోరీలో ఒక పోస్టు పెట్టారు. అలాగే పెద్దగా అలంకరణ లేకుండా దిగిన ఫొటోలను షేర్ చేశారు. కాగా.. బాలీవుడ్ విషయంలో కంగన ఎప్పటికప్పుడు తన అభిప్రాయాలను సూటిగా చెప్తుంటారన్న సంగతి తెలిసిందే.బాలీవుడ్ చిత్రాలు వివాహ వ్యవస్థను తప్పుగా చిత్రీకరిస్తున్నాయని ఇటీవల ఆరోపించారు. ఉమ్మడి కుటుంబాల్లో ఉండే పెద్దలను తప్పుగా చూపించడం మానాలని సూచించారు. ప్రతి ఒక్కరు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ ముందుకు సాగిపోవాలని, గుర్తింపు కోసం ఎక్కువగా పోరాటం చేస్తే చివరకు ఒంటరిగా మిగిలిపోవాల్సి వస్తుందని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం కంగన రాజకీయాల్లో బిజీగా ఉన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లోని మండి నియోజవర్గం నుంచి భాజపా తరపున ఎంపీగా ఉన్నారు. పార్లమెంట్, తన సొంత నియోజకవర్గం, సొంత రాష్ట్రంలో దిగిన దృశ్యాలను నెటిజన్లతో పంచుకుంటున్నారు. సినిమాల పరంగా చూస్తే.. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జీవితం ఆధారంగా తెరకెక్కిన 'ఎమర్జెన్సీ' చిత్రంలో చివరిగా కనిపించారు.



# ఆ భారాన్ని మాత్రం మోయకండి: రష్మిక

సినీ ఇండస్ట్రీలో ఒడుదొడుకులు సహజమన్నారు నటి రష్మిక. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ విషయం గురించి మాట్లాడారు.

జీవితంలో ఏదీ శాశ్వతం కాదని అర్థం చేసుకుంటే ఒత్తిడి ఉండదన్నారు నటి రష్మిక . ఆమె నటించిన ఛావా మంచి విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత విడుదలైన 'సికందర్' మాత్రం ఆశించిన స్థాయిలో అలరించలేకపోయింది. తాజాగా ఈ విషయంపై రష్మిక ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. తన కెరీర్, ఒత్తిళ్ల గురించి ప్రస్తావించారు.

"జీవితంలో ఏదీ శాశ్వతం కాదనే విషయం నాకు తెలుసు. గతంలోనూ నేను ఇదే అంశం గురించి పలుమార్లు మాట్లాడాను. ఒకరోజు మనకు అనుకూలంగా అనిపిస్తుంటుంది. మరుసటి రోజు అంతా మారిపోతుంది. నేను ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా నా కుటుంబం, స్నేహితుల నుంచి మద్దతు ఉండడం నా అదృష్టం. ఒడుదొడుకులను ఎదుర్కోవడంలో ఎప్పుడూ అండగా ఉంటారు. నిజం చెప్పాలంటే నటిని అవుతానని ఎప్పుడూ అనుకోలేదు. ఈ రంగంలోకి రావడానికి ప్రణాళికలు వేసుకోలేదు. ఇప్పుడు వెనక్కి తిరిగి చూసుకుంటే నేను ఎంత అదృష్టవంతురాలినో అర్థమవుతుంది" అని చెప్పారు.

"కెరీర్ విషయంలో నేను ఎప్పుడూ స్థిరంగా ఉంటాను. అందరికీ ఇచ్చే సలహా కూడా ఇదే. మనసుకు నచ్చిన పని చేయాలి. కూర్గ్ లాంటి చిన్న పట్టణంలో పుట్టిన నేను.. నేడు ఈ స్థాయిలో ఉన్నానంటే అదే కారణం. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకుసాగాలి. ఈ ప్రయాణంలో కఠినమైన పాఠాలు ఉండవు.. అన్నీ విలువైనవే ఉంటాయి. ఎల్లప్పుడూ ఉత్తమంగా ఉండడానికి ప్రయత్నించండి కానీ.. ఇతరులను సంతోషపెట్టాలనే భారాన్ని మాత్రం మోయకండి. మీ ఆనందంపై దృష్టిపెట్టండి" అని రష్మిక సలహా ఇచ్చారు.



# సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సినీ నటుడు నాగార్జున

**త్వరలో జరగనున్న అఖిల్ వివాహానికి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని నాగార్జున ఆహ్వానించారు.**



తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని అగ్ర కథానాయకుడు నాగార్జున కలిశారు. సీఎం నివాసంలో ఆయన్ను కలిసి త్వరలో జరగనున్న తన చిన్న కుమారుడు అఖిల్ వివాహ వేడుకకు ఆహ్వానించారు. అలాగే ఆయనతో కాసేపు చర్చించారు. గతేడాది నవంబర్‌లో అక్కినేని అఖిల్ నిశ్చితార్థం జైనబ్ రవ్జీతో జరిగిన విషయం తెలిసిందే. అప్పటినుంచి వీరి పెళ్లి కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. అధికారికంగా వివాహ తేదీ వెల్లడించనప్పటికీ.. జూన్ 6న ఈ వేడుక జరగనున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి.

# కాఫీ.. వర్కౌట్.. వర్క్ లైఫ్..: ఇదే సారా తెండూల్కర్ రోజువారీ జీవితం

తన డైలీ లైఫ్ స్టైల్‌ను తెలియజేస్తూ ఆసక్తికర వీడియోను ఇన్‌స్టాలో పంచుకున్నారు సారా తెండూల్కర్ .

క్రికెట్ దిగ్గజం సచిన్ తెండూల్కర్ కూతురిగానే కాకుండా మోడల్, న్యూట్రిషనిస్ట్, తన సమాజ సేవతో ఎంతోమందికి సుపరిచితురాలయ్యారు సారా తెండూల్కర్ . సోషల్‌మీడియాతో ఎంతో యాక్టివ్‌గా ఉండే ఈ భామ తాజాగా ఓ ఆసక్తికర వీడియో పంచుకున్నారు. తన డైలీ రొటీన్ ఏవిధంగా సాగుతుందో ఇందులో చూపించారు. వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాన్ని చక్కగా బ్యాలెన్స్ చేస్తూ ఆమె కనిపించారు. ఉదయం కాఫీతో తన దైనందిన జీవితాన్ని ప్రారంభించిన ఆమె.. జిమ్, మేకప్, వర్క్ టైమ్, స్నేహితులతో కలిసి మట్టి పాత్రలు తయారు చేయడం, మధ్యాహ్న భోజనం, ఇంటి రెనోవేషన్ పనులు చూసుకోవడం, తల్లితో కలిసి డిన్నర్‌కు వెళ్లడం వంటి పనులతో సమయాన్ని గడిపారు. "నా దినచర్యలో ఉండే గందరగోళం. కాఫీ, ప్రశాంతతతో నా రోజు సాగుతుందిలా" అని ఆమె రాసుకొచ్చారు. సారా తెండూల్కర్ సర్టిఫైడ్ న్యూట్రిషనిస్ట్. తన తండ్రి నడుపుతోన్న స్వచ్ఛంద సంస్థ 'సచిన్ తెండూల్కర్ ఫౌండేషన్'కు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు ఈ భామ. పేద పిల్లల ఆరోగ్య సంరక్షణకు పాటుపడుతూనే.. విద్య, ఆటల్లో వాళ్లను ప్రోత్సహిస్తున్నారు. గతంలో ఆమె మోడలింగ్‌లో శిక్షణ పొందారు. దీంతో ఆమె సినిమాల్లోకి అడుగుపెట్టే అవకాశం ఉందని కొంతమంది భావించారు. అయితే తనకు నటన అంటే ఇష్టం ఉండదని.. సినీ రంగంలోకి రావాలనే ఆలోచన తనకు ఏమాత్రం లేదని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఈ బ్యూటీ తెలిపారు.



# వర్కింగ్ అవర్స్.. బాలీవుడ్‌లో ఇప్పుడిదే హాట్ టాపిక్!

**వర్కింగ్ అవర్స్ కారణంగా దీపికా పదుకొణె ఓ ప్రాజెక్ట్‌ను వదులుకున్నట్లు వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాలీవుడ్ స్టార్స్ కొందరు దీనిపై స్పందించారు.**

రోజుకు ఎన్ని గంటలు పనిచేయాలి?.. ఈ ప్రశ్న ఎప్పుడూ చర్చనీయాంశమే. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులైనా.. సినిమా నటీనటులైనా ఇందుకు మినహాయింపు కాదు. కొన్ని రోజుల నుంచి బాలీవుడ్‌లో ఈ అంశం హాట్ టాపిక్‌గా మారింది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె వర్కింగ్ అవర్స్ ఎక్కువగా ఉన్న కారణంగా ఓ పెద్ద ప్రాజెక్ట్‌ను వదులుకున్నారంటూ వార్తలు వచ్చాయి. దీనిపై ఆమె స్పందించక పోయినప్పటికీ బాలీవుడ్ తారలు ప్రత్యక్షంగా పరోక్షంగా.. వేదికపై, ఇంటర్వ్యూల్లోనూ దీని గురించి మాట్లాడుతున్నారు.

**నిజాయతీ ఉన్న వారికి ఇది సమస్య కాదు..**

బాలీవుడ్ నటి కాజోల్ తన భర్త అజయ్ దేవ్‌గణ్ తాజాగా 'మా' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో పాల్గొన్న విషయం తెలిసిందే. ఇందులో కాజోల్ మాట్లాడుతూ కొత్తగా తల్లి అయిన నటీమణుల వర్కింగ్ అవర్స్ గురించి ప్రస్తావించారు. ఈలోపు అజయ్ దేవ్‌గణ్ ఈ విషయంపై స్పందించారు. "నిజాయతీ ఉన్న దర్శకనిర్మాతలు వర్కింగ్ అవర్స్ విషయంలో వ్యతిరేకంగా ఉండరు. 8 గంటలు షూటింగ్‌లో పాల్గొంటే చాలు అనుకుంటారు. చాలా మంది దీన్ని అర్థం చేసుకుంటారు. అదే పాటిస్తారు కూడా" అని అన్నారు. దీంతో వీరు దీపికా పదుకొణెను ఉద్దేశించి ఆమెకు సపోర్ట్‌గా మాట్లాడారని అనుకున్నారు.

**అది విజయమే కాదు..**

కుటుంబంతో సమయాన్ని గడపలేకపోతే జీవితంలో ఎంత సాధించినప్పటికీ విజయం కాదన్నారు బీటౌన్ హీరో సైఫ్ అలీ ఖాన్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన తన దృష్టిలో విజయం అంటే ఏమిటో చెప్పారు. "షూటింగ్‌లో ఎక్కువ సమయం గడిపి.. పిల్లలు నిద్రపోయిన తర్వాత ఇంటికి వస్తే అది విజయం అవ్వదు. నేను కుటుంబంతో గడపాలి అని చిత్రబృందానికి చెప్పి రాగలగాలి. అదే నిజమైన సక్సెస్. ఇండస్ట్రీలో విరామ సమయం తక్కువగా ఉంటుంది. ఆ సమయాన్ని కచ్చితంగా ఫ్యామిలీతో గడపాలి" అని సైఫ్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. పరోక్షంగా ఆయన దీపికాకు సపోర్ట్ చేస్తున్నారని బాలీవుడ్ మీడియా పేర్కొంది.

**ఇది సవాలే..**

దీపికా పదుకొణె గతేడాది సెప్టెంబర్‌లో ఆడబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె తిరిగి షూటింగ్‌లో పాల్గొనడం గురించి మాట్లాడారు. "ఒక తల్లిగా చిత్రీకరణలో పాల్గొనడం అనేది ఎప్పుడూ సవాలే. ప్రస్తుతం నేను నా జీవితంలో మాతృత్వపు మాధుర్యాన్ని ఆస్వాదిస్తున్నాను. ఇకపై షూటింగ్‌లలో పాల్గొనేందుకు సిద్ధమవ్వాలి. నా కుమార్తెకు తల్లిగా నా బాధ్యతలను నిర్వర్తిస్తూనే చిత్రీకరణల్లో పాల్గొనాలి" అని చెప్పారు. దీంతో ఆమె వర్కింగ్ అవర్స్ విషయంలో రాజీ పడడం లేదని అందుకే ఓ పాన్ ఇండియా ప్రాజెక్ట్ నుంచి కూడా వైదొలగినట్లు వార్తలు వస్తున్నాయి.



# శుభ్‌మన్ గిల్ మీద గురుతర బాధ్యత ఉంది: ఏబీ డివిలియర్స్




**టెస్ట్ క్రికెట్‌కు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత తొలిసారిగా టీమ్‌ఇండియా శుభ్‌మన్ గిల్ సారథ్యంలో ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. ఈ నేపథ్యంలో గిల్ మీద చాలా బరువు బాధ్యతలున్నాయని దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ అన్నాడు.**

టీమ్‌ఇండియా జూన్ 20 నుంచి ఇంగ్లండ్‌తో అయిదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ నూతన సిరీస్ ఈ టూర్‌తోనే ప్రారంభం కానుంది. రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ సుదీర్ఘ ఫార్మాట్‌కు తమ రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో ఇంగ్లండ్ గడ్డ మీద భారత యువజట్టు ఏమేరకు రాణించగలుగుతుందోనని అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. అనుభవజ్ఞుడైన రవిచంద్రన్ అశ్విన్ గత సంవత్సరమే ఆస్ట్రేలియా టూర్ సందర్భంగా తన రిటైర్మెంట్ ప్రకటించడం, సీనియర్ పేసరైన మహ్మద్ షమీ తన ఫిట్‌నెస్ సమస్యల వల్ల ఇంగ్లండ్ టూర్‌కు ఎంపిక కాకపోవడం కూడా టీమ్‌ఇండియాకు ప్రతికూలాంశాలే!

ఇలా సీనియర్ల సేవలను కోల్పోయిన టీమ్ ఇండియా నూతన టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ నియమితుడయ్యాడు. ఇది 25 ఏళ్ల గిల్‌కు నిజంగా కఠిన పరీక్షే కానుంది. ఈవిషయమై దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ .. ముంబయిలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడాడు. 'టీమ్‌ఇండియాకు నవశకం ప్రారంభం కావడానికి ఇదే సరైన సమయం. యువకులు తామేంటో నిరూపించుకోవాలి. నూతన టెస్ట్ కెప్టెన్‌గా టీమ్‌ఇండియాను ముందుకునడిపించాల్సిన గురుతర బాధ్యత శుభ్‌మన్ గిల్ మీద ఉంది. భారతదేశంలో టాలెంట్‌కు కొదవలేదు. ఈ విషయంలో క్రెడిట్ అంతా ఐపీఎల్‌కే దక్కుతుంది. ప్రతిభ ఉన్న ఎంతోమంది యువ ఆటగాళ్లను ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రపంచానికి పరిచయం చేస్తోంది. ఈ సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ లాంటి కుర్రాళ్లు తమ ఆటతీరులో ఎంతో పరిణతి ప్రదర్శించారు' అని డివిలియర్స్ అన్నారు.




అలాగే టీమ్‌ఇండియాకు ఇంగ్లండ్‌లో ఎదురుకానున్న సవాళ్ల గురించి కూడా అతడు మాట్లాడాడు. 'ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్ అంటే ఆషామాషీ వ్యవహారం కాదు. కానీ టీమ్‌ఇండియా ఆటగాళ్లలో ప్రతిభకు కొదవలేదు. వారు తలుచుకుంటే ఏదైనా సాధించగలరు' అని వివరించాడు. అలాగే ఒకప్పటి తన రాయల్ ఛాలెంజర్స్ జట్టు సహచరుడైన విరాట్ కోహ్లీ.. టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడం మీద కూడా ఏబీ డివిలియర్స్ స్పందించాడు. 'కోహ్లీ తాను అనుకున్నదే చేశాడు. అతడు కొన్ని సంవత్సరాలుగా ప్రపంచం నలుమూలలా ఎంతో క్రికెట్ ఆడాడు. అదృష్టవశాత్తూ అతన్ని మనం ఇంకా మైదానంలోనే చూస్తున్నాం. టెస్ట్ క్రికెట్‌లో మనం కోహ్లీని మాత్రం మిస్ కానున్నాం. అతడు రెడ్ బాల్ క్రికెట్‌లో తనదైన ముద్ర వేశాడు' అని ఏబీ డివిలియర్స్ కోహ్లీని కొనియాడాడు.

# గంభీర్ సెలక్ట్ చేయడు.. రిజెక్ట్ మాత్రమే చేస్తాడు: అతుల్ వాసన్

**ఇంగ్లండ్ పర్యటనకు ఎంపిక చేసిన భారత జట్టులో శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కలేదు. ఈ విషయమై విలేకరులు అడిగిన ప్రశ్నకు గంభీర్ ఇచ్చిన సమాధానంపై టీమ్‌ఇండియా మాజీ పేసర్ అతుల్ వాసన్ అసంతృప్తి వ్యక్తంచేశాడు.**

టీమ్‌ఇండియా జూన్ 20 నుంచి ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. ఇందులోభాగంగా అయిదు టెస్టుమ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఈనేపథ్యంలో ఇటీవలే ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనున్న భారత జట్టును బీసీసీఐ సెలక్టర్లు ప్రకటించారు. ఇందులో శ్రేయస్ అయ్యర్‌కు స్థానం దక్కలేదు. నిజానికి అతడు మంచి ఫామ్‌లో ఉన్నాడు. ప్రస్తుత ఐపీఎల్‌లోనూ చక్కగా రాణిస్తున్నాడు. అయినా జట్టులో చోటు దొరకలేదు. ఇదే విషయమై విలేకర్లు ప్రశ్నిస్తే బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ అసలు కారణం ఏంటో వివరించే ప్రయత్నం చేశాడు. కానీ టీమ్‌ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ మాత్రం 'నేను సెలక్టర్‌ను కాదు..' అని జవాబిచ్చాడు.

టీమ్‌ఇండియా మాజీ పేసర్ అతుల్ వాసన్ ఒక ఓటీటీ షోలో ఈ అంశం మీద మాట్లాడుతూ 'గంభీర్ సెలక్ట్ చేయడు.. కేవలం రిజెక్ట్ మాత్రమే చేస్తాడు' అంటూ చురకలంటించాడు. భారత జట్టు ఎంపికలో కోచ్‌కు కూడా కీలక పాత్ర ఉంటుందని వివరించాడు. శ్రేయస్ అయ్యర్‌ను టీమ్‌లోకి ఎందుకు తీసుకోలేదో అతడు వివరంగా చెప్పి ఉండాల్సిందని ఈసందర్భంగా అతుల్ వాసన్ అన్నాడు. శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేయకపోవడంపై పలువురు క్రీడాభిమానులు, విశ్లేషకులు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. మంచి ఫామ్‌లో ఉన్న అతడికి జట్టులో చోటు కల్పించకపోవడం సరైన నిర్ణయం కాదంటున్నారు.







# గుజరాత్ టైటాన్స్‌కు నాణ్యమైన మిడిల్ ఆర్డర్ బ్యాటర్ అవసరం ఉంది: టామ్ మూడీ

**ముంబయి ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య శుక్రవారం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో సరైన మిడిలార్డర్ లేకపోవడం వల్లే గిల్ సేన ఓటమి పాలైందని టామ్‌మూడీ అభిప్రాయం వ్యక్తం చేశాడు.**

ఐపీఎల్ 2025లో భాగంగా గుజరాత్ టైటాన్స్ , ముంబయి ఇండియన్స్ మధ్య శుక్రవారం ముల్లాన్‌పూర్ వేదికగా ఎలిమినేటర్ మ్యాచ్ జరిగింది. ఈ కీలక పోరులో 20 పరుగుల తేడాతో ఓటమిపాలైన గుజరాత్ ఐపీఎల్ నుంచి నిష్క్రమించింది. మిడిల్ ఆర్డర్ వైఫల్యం వల్లే గుజరాత్ టైటాన్స్ కీలకమైన పోరులో ఓటమి పాలైందని సన్‌రైజర్స్ హైదరాబాద్ మాజీ కోచ్ టామ్‌మూడీ అభిప్రాయపడ్డాడు. ఓ నాణ్యమైన మిడిలార్డర్ బ్యాటర్ అవసరం గుజరాత్‌కు ఎంతైనా ఉందని సూచించాడు.

'రూథర్‌ఫోర్డ్, తెవాతియా.. వీరిద్దరికీ జట్టులో ఒకేలాంటి పాత్రలున్నాయి. కానీ కాస్త భిన్నమైన ఆటగాళ్లు. సిక్స్‌లు కొట్టడంలో ఒకరిని మించి మరొకరు పోటీ పడతారు. కానీ వారు ముంబయితో జరిగిన మ్యాచ్‌లో 26 బంతులు ఎదుర్కొని కేవలం ఒకే ఒక సిక్స్ మాత్రమే కొట్టారు. వాళ్లు చివరి ఓవర్లలో బ్యాటింగ్ చేస్తున్నారు. అలాంటి సమయంలో ఫోర్లు, సిక్స్‌ల రూపంలో పరుగులు సాధించాలి. కానీ దురదృష్టవశాత్తు ఈ మ్యాచ్‌లో అది జరగలేదు. ప్రత్యేక పాత్ర పోషించడం కోసం బ్యాటింగ్‌లో వాషింగ్టన్ సుందర్ ముందొచ్చాడు. కానీ మిడిల్ ఆర్డర్‌లో ఆ లోటును పూరించగలిగే నాణ్యమైన భారత బ్యాటర్ కావాలి. అప్పుడే ఆ జట్టు సమతుల్యం బాగుంటుంది' అని టామ్ మూడీ తనదైన శైలిలో విశ్లేషించాడు.

ఈ సీజన్‌లో శుభ్‌మన్ గిల్ , సాయి సుదర్శన్ , జోస్ బట్లర్ త్రయం గుజరాత్ టైటాన్స్‌ను ముందుండి నడిపించింది. అయితే ఇంతకు ముందు మ్యాచుల్లో ఈ జట్టు మిడిల్ ఆర్డర్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం పెద్దగా రాలేదు. వాషింగ్టన్ సుందర్, సాయి సుదర్శన్‌ల వికెట్లు కోల్పోయిన తర్వాత, 229 పరుగుల లక్ష్య ఛేదనలో గుజరాత్ మిడిలార్డర్ ఇబ్బంది పడింది. షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, రాహుల్ తెవాతియా, ఎం.షారుఖ్ ఖాన్.. ముంబయి ఇండియన్స్ బౌలింగ్ దాడిని దీటుగా ఎదుర్కోలేకపోయారు.

# డబుల్ సెంచరీతో చెలరేగిన కరుణ్ నాయర్..

ఇంగ్లండ్ పర్యటనను టీమిండియా వెటరన్ ఆటగాడు కరుణ్ నాయర్ ఘనంగా ఆరంభించాడు. కాంటర్‌బరీ వేదికగా ఇంగ్లండ్ లయన్స్‌తో జరుగుతున్న తొలి అనాధికారికఎ టెస్టులో కరుణ్ నాయర్.. భారతఎ జట్టు తరపున అద్భుతమైన డబుల్ సెంచరీతో చెలరేగాడు.

ఫస్ట్ డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన నాయర్.. 272 బంతుల్లో తన డబుల్ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. అతడి ఇన్నింగ్స్‌లో ఇప్పటివరకు 26 ఫోర్లు, ఒక సిక్సర్ ఉన్నాయి. ఓవరాల్‌గా 204 పరుగులు చేసి ఔటయ్యాడు. నాయర్‌కు ఇది నాలుగో ఫస్ట్ క్లాస్ ద్విశతకం కావడం గమనార్హం.

**కోహ్లీ వారసుడు ఫిక్స్..?**

కాగా విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించడంతో టెస్టుల్లో అతడి స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారన్న చర్చ ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో నడుస్తోంది. కొంతమంది సాయిసుదర్శన్ పేరును సూచిస్తుంటే.. మరి కొంతమంది కరుణ్ నాయర్‌ను పేరును చెబుతున్నారు.

ఇటువంటి సమయంలో కోహ్లీ స్థానానికి తనే సరైనోడనని నాయర్ డబుల్ సెంచరీతో చాటుకున్నాడు. కాగా కరుణ్ నాయర్ 8 ఏళ్ల తర్వాత భారత టెస్టు జట్టులోకి ఎంట్రీ ఇచ్చాడు. దేశవాళీ క్రికెట్‌లో మెరుగైన ప్రదర్శన చేస్తుండడంతో నాయర్‌కు సెలక్టర్లు తిరిగి పిలుపునిచ్చారు. నాయర్ ప్రస్తుతం సూపర్ ఫామ్‌లో ఉన్నాడు.

రంజీ ట్రోఫీ 202425లో విదర్భ ఛాంపియన్‌గా నిలవడంలో కరుణ్‌ది కీలక పాత్ర. ఈ టోర్నీలో 16 ఇన్నింగ్స్‌లలో 53.93 సగటుతో 863 పరుగులు చేసి నాలుగో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. నాయర్ చివరసారిగా భారత జట్టు తరపున 2017లో ఆడాడు. కాగా వీరేంద్ర సెహ్వాగ్ తర్వాత టెస్టుల్లో ట్రిపుల్ సెంచరీ సాధించిన ఏకైక భారత ఆటగాడిగా కరుణ్ నాయర్ కొనసాగుతున్నాడు.

**భారీ స్కోర్ దిశగా భారత్-ఎ**

ఇక అనాధికరిక టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో భారత్‌ఎ జట్టు భారీ స్కోర్ దిశగా దూసుకువెళ్తోంది. 112 ఓవర్లకు 7 వికెట్ల నష్టానికి 510 పరుగులు చేసింది. భారత బ్యాటర్లు సర్ఫరాజ్ ఖాన్(92), ధ్రువ్ జురెల్(94) తృటిలో సెంచరీ చేసే అవకాశాన్ని కోల్పోయారు.





# బుమ్రా బౌలింగ్ కోటా పూర్తి కానంత వరకూ.. మ్యాచ్ ముగియనట్లే: ఏబీ డివిలియర్స్

ముంబయి ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో బుమ్రా ప్రదర్శన గురించి దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ మాట్లాడాడు. ఐపీఎల్ 2025లో భాగంగా ముంబయి ఇండియన్స్ , గుజరాత్ టైటాన్స్ మధ్య శుక్రవారం ఎలిమినేటర్ మ్యాచ్ జరిగింది. ఈ పోరులో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి, గుజరాత్ ముందు 228 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. ఛేజింగ్‌లో గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 208 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో ముంబయి ఇండియన్స్ 20 పరుగుల తేడాతో ఈ మ్యాచ్‌ను గెలిచింది. పంజాబ్ కింగ్స్‌తో క్వాలిఫయర్ 2 ఆడేందుకు అర్హత సాధించింది. పరాజయం పాలైన గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్ టోర్నీ నుంచి నిష్క్రమించింది.ఈ మ్యాచ్‌లో జస్ప్రీత్ బుమ్రా కీలక సమయంలో వాషింగ్టన్ సుందర్‌ను తన అద్భుతమైన యార్కర్‌తో 48 పరుగుల వద్ద క్లీన్‌బౌల్డ్ చేశాడు. నాలుగో వికెట్‌కు సాయిసుదర్శన్‌తో కలిసి అతడు నెలకొల్పిన 84 పరుగుల భాగస్వామ్యానికి తెర దించాడు. ఇదే మ్యాచ్‌ను మలుపు తిప్పింది. ఈ విషయమై దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ ఓ లైవ్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫాంతో మాట్లాడాడు. ''బుమ్రాకు సరైన సమయంలో ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ బంతిని అందించాడు. సాయి సుదర్శన్ అతడి బౌలింగ్‌లో బాగా ఆడాడు. అందుకే బుమ్రాతో కాస్త ఆలస్యంగా బౌలింగ్ చేయించాడు. ఎప్పుడైతే జస్ప్రీత్ బుమ్రా తన కోటాలో మిగిలిన రెండు ఓవర్లు వేయడానికి వచ్చాడో.. అప్పుడే నా కుమారుడితో నేను.. 'అతడి బౌలింగ్ పూర్తయ్యేంత వరకు, ఈ మ్యాచ్ ముగియనట్లే' అన్నాను. తాను ఎందుకు అత్యుత్తమమో బుమ్రా ఈ మ్యాచ్‌లో మరోసారి నిరూపించుకున్నాడు' అని ఏబీ డివిలియర్స్ అన్నాడు.

అలాగే ఈ సీజన్లో భీకర ఫామ్‌లో ఉన్న సాయిసుదర్శన్ వికెట్ కోల్పోవడంపై కూడా అతడు మాట్లాడాడు. 'రిచర్డ్ గ్లీసన్ బౌలింగ్‌లో 16వ ఓవర్లో సాయిసుదర్శన్ (80) పెవిలియన్ బాటపట్టాడు. ఇది కూడా మ్యాచ్‌కు మరో టర్నింగ్ పాయింట్. ఈ కీలకమైన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌కు ఏదీ తమకు అనుకూలంగా జరగలేదు. వాళ్లు మూడు క్యాచ్‌లు డ్రాప్ చేశారు. కుశాల్ మెండిస్ హిట్ వికెట్‌గా వెనుదిరిగాడు' అని డివిలియర్స్ ముగించాడు.